స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

నంపుటి 15 సంచిక 117 | హైదరాబాద్ | సోమవారం | 7-5-1962 | 4 పేజీలు 7 నయాపైసలు

అల్జీరియాలో రెఫరెండం

జులైలో జరిగే అవకాశం

(రాయిటర్) పారిస్, మే 6

జాతీయ స్వాతంత్ర్యముపై కావలసిందీ లేదీ తెలుసుకోవడానికి జులై నెలలో అల్జీరియా ప్రజలకై రెఫరెండము జరుపబడుతుంది. ఫ్రెంచి అధ్యక్షవర్గాల నుండి ఈ సమాచారం అందింది.

అల్జీరియాలోని మిశ్రమ ముస్లిం యూరోపియన్ శాశ్వాలిక కార్యవర్గము ఈ ప్రతిపాదన చేసినా ఇంకా తేదీలు నిర్ణయించబడలేదు జనరల్ డిగాల్ మాత్రము త్వరగానే ఈ అభిప్రాయ సేకరణ ముగియాలనివాంఛిస్తున్నారు.

డాక్టర్ ప్రసాద్ గౌరవార్థం ప్రత్యేక తపాలాబిళ్ల

న్యూఢిల్లీ మే 6

పదవీ విరమణ చేయనున్న రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ గౌరవార్థం ఈ నెల 18 వ తేదీన పోస్టు అండ్ టెలిగ్రాఫ్ శాఖ ప్రత్యేక తపాలాబిళ్ళను విడుదల చేస్తున్నారు.

ఈ పోస్టల్ స్టాంపు 15 నయాపైసలలో ఉంటుంది. దీనిపై డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ చిత్రం ఉండగలదు.

కేంద్ర మంత్రిమండలి సభ్యుల సంఖ్య 50 కి పెరుగుదల



హిందీ మీడియం ఆర్ట్సుకాలేజి (హైదరాబాదు)లో మూడుసంవత్సరాల డిగ్రీకోర్సును వచ్చే విద్యాసంవత్సరము నుండి ప్రారంభించేందుకయి అనుమతి యివ్వడానికి తనఖరీదేసేందుకు ఉస్మానియా యూనివర్సిటి కమిషన్ ఈనెల 4 వ తేదీన ఈ కళాశాలను దర్శించింది.

కాశ్మీర్ పై భారత వ్యతిరేక ప్రచారం

కైరోలో పాక్ రాయబారి చర్యలు

కైరో, మే 6

కైరోలోని పాకిస్తాన్ రాయబారి జరుపుతున్న భారత వ్యతిరేక ప్రచారాన్ని ఐక్యఅరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి మహ్మద్ ఫౌజి దృష్టికి భారత రాయబారి అజిమ్‌హుసేన్ తీసుకొని వచ్చారు.

ఇక్కడి పాకిస్తాన్ రాయబార కార్యాలయమువారు భారతవ్యతిరేక ప్రచారముచేస్తూ వివిధ కరపత్రాల పంచి పెట్టడమే కాక ఈమధ్య పాక్ రాయబారి ఒక ప్రముఖ అరబ్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కాశ్మీర్ సమస్యపట్ల ఇండియా అనుసరిస్తున్న విధానాన్ని విమర్శించాడు. ఈసమస్యా పరిష్కారానికై పాకిస్తాన్ బలప్రయోగానికి పూనుకొనగలదన్న సూచనను పరోక్షముగా చేశారు. ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రభుత్వము తమదేశములోని పరాయబార కార్యాలయముగూడా మరో దేశముతో ఐక్యరిపబ్లిక్ స్నేహ సంబంధాలు దెబ్బతినేలా వ్యతిరేక ప్రచారాన్ని జరుపరాదని ఈ వరకే ఆదేశించింది.

కాశ్మీరు సమస్యపై భద్రతామండలిలో జరిగిన చర్చ ఇతర పరిణామాలు గూర్చి భారత రాయబారి హుసేన్ ఫౌజితోను ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్ష వ్యవహారాలమంత్రి అలి సాబ్రితోను చర్చల జరిపారు. కాశ్మీర్ సమస్యపట్ల కైరో ప్రభుత్వము అవలంబించిన వైఖరికి హుసేన్ సంతృప్తిని వ్యక్తం చేశాడు.

.....

ఆఫ్రికా ఆసియా దేశాల ఆర్థిక మహాసభ

యూరోపు ఉమ్మడి మార్కెటు పరిణామాల చర్చించడానికి

కైరో, మే 6

యూరోపియన్ కామన్ మార్కెటు వలన ఆఫ్రికా-ఆసియా రాజ్యాలపై కలిగే దుష్ప్రభావాలు, వానిని ఎదుర్కొనడానికి తీసుకోవలసిన చర్యలను గూర్చి చర్చించడానికి ఏర్పాటు చేయబడే ఆర్థిక మహాసభలో పాల్గొనడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది. ఈ సభను ఐక్య అరబ్ రిపబ్లిక్ ఏర్పరుస్తున్నది.

జులైలో ఈసభ జరుగగలదు, అదే ఇంకా దానికై తేదీలు నిర్ణయించబడలేదు, నివుణుల స్థాయిలో జరిగే ఈ సభకు ఆయా దేశాలే ఎందరు ప్రతినిధుల పంపాలో నిర్ణయించుకోవలసి ఉంటుంది.

యుగోస్లావియా ఐక్య అరబ్ రిపబ్లిక్‌లు కలిసి ఈ మహాసభకు ఇరువది ఆఫ్రికా-ఆసియా దేశాలను ఆహ్వానించడానికి నిర్ణయించుకున్నవి. ఇప్పుడు ఈ ఇరువదికాక మరో ఇరువదిదేశాలు ఆహ్వానించడానికి నిర్ణయం తీసుకోబడినది.

హిందీభాష ప్రచారం

దేశఐక్యతకు భంగంలేని విధంగా జరుగాలని రాష్ట్రపతి సూచన

న్యూఢిల్లీ, మే 6

దేశ ఐక్యతకు భంగము కలుగని విధముగా హిందీ ప్రచారము జరిగేలా చూడాలని హిందీ మాట్లాడే ప్రజలకు రాష్ట్రపతి డాక్టరురాజేంద్ర ప్రసాద్ సలహా ఇచ్చారు.

రాష్ట్రభాషాప్రచారసమితి రాష్ట్రపతి భవనములో ఏర్పరచిన కార్యక్రమములో ప్రసంగిస్తూ తమ పైరుద్దబడుతున్నదనే భావము ఏర్పడకుండా హిందీ రాని ప్రజలు హిందీని సులభముగా నేర్చుకునేలా సరళముగా హిందీభాష ఉండాలని ఈ విధముగా హిందీని సులభతరము చేయడానికి హిందీవాదులు కృషిచేయాలనిరాష్ట్రపతి సలహా ఇచ్చారు. హిందీప్రచారానికి ప్రజల అందరి సహకారాన్ని సాధించాలన్నారు.

అడవులలో బొగ్గు కాల్పుల నిషేధం

ఆదిలాబాదు జిల్లాలో 80 వేల మందికి నిరుద్యోగం

హైదరాబాద్, మే 6

అడవుల ప్రాంతాలలో బొగ్గు కాల్పులపై ప్రభుత్వం నిషేధపుటుత్తర్వులు అమలు జరిపినఫలితంగాఆదిలాబాదు జిల్లాలో ఈవృత్తినవలంబించిన 80 వేలమంది నిరుద్యోగులై వారని బొగ్గుకొరత రాగలదని పేర్కొంటూ శ్రీరాజమలు ఎం.ఎల్.ఎ. నిన్న ఒక ప్రకటనచేశారు.

ఆదిలాబాదు జిల్లాలోను అడవులు యెక్కువగావున్న యితర జిల్లాల్లోను బొగ్గు కాల్పు వృత్తి అనేకమందికి ఉపాధిఅయిందని ప్రభుత్వ నిషేధపుటుత్తర్వు ఫలితంగా వీరంతా, ఉపాధిని కోల్పోయారని యిది గ్రామ పరిశ్రమగా రూపొందినదని ఆయన తమ ప్రకటనలో వివరించారు.

ముస్లిం వక్ఫ్‌ల ఆస్తులను సర్వే చేయడానికి నియమించబడిన వక్ఫ్‌ల కమీషనర్‌కు ఆంధ్ర ప్రాంతముపై అధికారంలేదనీ, తెలంగాణా ప్రాంతంపైన మాత్రమేఅధికారమున్నదనీ ప్రభుత్వం వివరించింది.

పాశ్చాత్య దేశాలలో ఆత్మహత్యల తీరు

మానసిక ఆరోగ్య పరిశోధన సంస్థ వెల్లడించిన వివరాలు

లండన్, మే 6

స్వీడెన్, డెన్మార్క్, స్విట్జర్‌లాండ్‌లాంటి ధనిక దేశాలలో ఆత్మహత్యల అలవాటు పెరుగుతున్నదని బీదవైన స్పెయిన్, పోర్చుగల్, ఐర్లండ్‌లలో ఆత్మహత్యల సంఖ్య తక్కువని మానసిక ఆరోగ్య పరిశోధనా సంస్థ నేడు తెలిపింది.

ఇంగ్లాండ్ వేల్సులలో ప్రతి సంవత్సరం కనీసం 5 వేలమంది పాస్‌పోర్టు తీసుకోగా మరో 85 వేలమంది ఆత్మహత్యా ప్రయత్నం చేస్తారట. ఈ సంస్థ ఆత్మహత్యలు నిష్పృహలు అని ప్రచురించిన లఘు పుస్తకములో ఈ వివరాలు వెల్లడి చేయబడినవి.

లండన్ మహా నగర ప్రాంతంలో రోజుకు సగటున మూడు ఆత్మహత్యలు జరుగుతాయట.

సాంఘిక అస్తిమితత్వం తగ్గాలాలు రంధులవల్లనే చాలావరకు ఆత్మహత్యలు జరుగుతవని, వలసపోవడం, విడాకులు, అక్రమప్రేమ, మానసిక సంక్షోభం, తుదిత్వరగా నయంగాని జబ్బులలాంటి దుర్భర పరిస్థితులు ఇట్టి ఘాతుక కృత్యానికి ప్రోత్సాహాన్నిస్తాయని ఈ లఘు పుస్తకంలో కలదు.

లండన్‌లో సేకరించిన వివరాల బట్టి ప్రతి వాలుగు వందల హత్యలలో 87 శాతం మానసిక వ్యాధులవల్లను 17 శాతం అసాధారణమైన పరిస్థితులలోను ఆత్మహత్యలు జరుగుతాయని స్పష్టంచేశాయి.

బ్రిటన్‌లోని ఆత్మహత్యల నిరోధక సంఘ కార్యాలయానికి వారానికి కనీసము నూరు పిలుపులైనా ఆత్మహత్యలు చేసుకోబోయే వారినుండి వస్తాయట

ముఖ్యమంత్రి వద్దకు చేనేత కార్మికుల రాయబారం

హైదరాబాద్, మే 6

ఆంధ్ర చేనేత కార్మికులు తరపున ఒక రాయబారవర్గం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని నిన్న కలుసుకొని చేనేత పరిశ్రమకు ఉపయోగించే పత్తినూలుపై విధించిన ఎక్సయిజు డ్యూటీలను రద్దు చేయవలసిందని కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరాలని విజ్ఞప్తి చేసింది.

ఈ ప్రతినిధివర్గంలో శ్రీయుతులు ఇనుమర్తి వీరభద్రరావు ప్రగడ కోటయ్య, టి. రామకృష్ణయ్య, ఎస్. నారాయణప్పకలరు.

విస్తృతపోషక ఆహార కార్యక్రమం

పంచాయతీ సమితుల అధ్యక్షుల సదస్సులో ప్రణాళికల మంత్రి వివరణ

హైదరాబాదు, మే 6

ఆంధ్రప్రదేశ్‌లో విస్తృత పోషక ఆహార కార్యక్రమం (1961-68వరకు) మూడేండ్లపాటు అమలు జరుపుటకు రాష్ట్రప్రభుత్వం నాన్ రికరింగ్ మొత్తముగా రూ-20,20,506లు, రికరింగ్ మొత్తంగా రూ-15.88,860లు మంజూరు చేసిందని ప్రణాళికల మంత్రి డా॥ యం. చెన్నారెడ్డి నిన్న యిక్కడ జూబిలీ హాలులో జరిగిన పంచాయతీ సమితుల అధ్యక్షులు బి. డి. ఓల సంయుక్త సమావేశాన్ని ప్రారంభిస్తూ తెలియచేశారు.

యు ఎస్.ఐ.సి.యి.ఎఫ్;ఎఫ్ ఎ.ఓ; డబ్ల్యు. హెచ్. ఓ. సంస్థల సహకారముతో ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల్లో ఈ పథకాలు తొలిసారిగా అమలు జరుపబడ్డాయని ప్రణాళికల మంత్రి చెప్పారు.

పంచాయతీ రాజ్ అధ్యక్షులు శ్రీ కె. వి. అనంతరామన్ సభికులకు స్వాగతం చెబుతూ దేశప్రగతి ప్రజల ఆరోగ్యంపై ఆధారపడి వున్నదన్నారు. ఆరోగ్య పరిరక్షణకు ఉత్తమ ఆహారం మొంతో దోహదకారి కాగలదన్న అభిప్రాయాన్ని వక్తం చేశారాయన- పోషకఆహారం కాని ఆహార పదార్థాలు వ్యాధులు రావడానికి కారణభూతమౌతాయని శ్రీ అనంతరామన్ చెప్పారు. విస్తృత పోషక ఆహార పథకం రాష్ట్ర ప్రభుత్వము అమలు జరుపుతున్నదని పేర్కొంటూ అది జయప్రదమయ్యేందుకు సమితుల అధ్యక్షులు యెక్కువ శ్రద్ధాసక్తులతో సమైక్య కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

మోజంజాహీ మార్కెట్ చౌరస్తాలో ట్రాఫిక్ నిర్బంధాలు

నగర పోలీసుకమీషనర్ ప్రకటన

హైదరాబాదు, మే 6

ప్రజాక్షేమాన్ని దృష్ట్యా క్రమబద్ధతలో ట్రాఫిక్‌ను అదుపులో వుంచుటకై యీనెల 20 వ తేదీ సాయంత్రము 4 గంటల నుంచి మోజంజాహీ మార్కెట్ చౌరస్తావద్ద యీ క్రింది నిర్బంధాలు అమలు పరచబడతాయని హైదరాబాదు పోలీసు కమీషనర్ శ్రీ సత్యార్ ఒక ప్రకటన చేశారు. ప్రకటనలో యిలా వున్నది.

ఉదయం 6-30 గంటల నుంచి 11 గంటలవరకు మధ్యాహ్నం 3-30 గంటల నుంచి రాత్రి 7-30 వరకు యెద్దు బండ్లు తోపుడుబండ్లు మోజంజాహీ మార్కెట్ చౌరస్తాలో ప్రవేశించుటకు ఆదివారం మినహా మిగతా అన్ని రోజులలోను అనుమతి నిరాకరించబడినది. పైరద్దీ వేళలందు యీ వాహనాలు ఆ ప్రాంతపు ప్రశ్నామ్నాయ తోవలగుండా తిరుగవలసి వున్నది. చౌరస్తా ప్రాంతంవద్ద మోటారు సైకిళ్ళు, సైకిళ్ళు, సైకిలు రిక్షాలు తదితర వాహనాలు మొదలయిన వాటిని నిలుపుదల చేయుట (పార్కింగ్) నిషేధించబడినది. చౌరస్తాలోకి ప్రవేశించు కార్లను వాటి యజమానులు ఆ ప్రాంతానికి వెలుపల ఆపి వుంచవచ్చును. యు ఆకారములో మలుపు తిరుగు అన్ని రకాల వాహనాలను మోజంజాహీ మార్కెటు చౌరస్తా ప్రవేశించుటపై నిషేధం అమలు జరుపబడుతుంది.

చిత్తూరుపార్లమెంటరీ నియోజకవర్గం

హైదరాబాదు మే 6

'నవ్యాంధ్ర' పక్షపత్రిక సంపాదకులు శ్రీ వి. ఏ. రహమాన్ చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో జరుగనున్న ఉపఎన్నికలో పోటీచేస్తారని తెలుస్తుంది.

అంగోలా మోజంబిఖీలకు స్వాతంత్ర్యం

ఇచ్చేప్రశ్నే లేదని పోర్చుగీసు ప్రధాని సాలజార్ ప్రకటన

లిస్బన్, మే 6

సమీప భవిష్యత్తులోగాని లేక దీర్ఘకాలం తర్వాతగాని అంగోలా మోజంబిఖీలకు స్వాతంత్ర్యం ఇవ్వబడే అవకాశమే లేదని పోర్చుగీసు ప్రధాని అంటోనియో సాలజార్ స్పష్టముగా తెలిపారు.

ఈ ఆఫ్రికన్ ప్రాంతాలు పోర్చుగీసు జాతితోనే సామరస్య పూర్వకముగా అభివృద్ధి చెందవలసిందేనని అన్నారు. పోర్చుగీసు యీ దేశాలకోల్పోవడానికి ఇష్టపడదని తెలిపారు తమ ఈప్రకటన పోర్చుగీసు విధానానికి అనుగుణముగా నిర్దుష్టముగా నున్నదని సాలజార్ అన్నారు.

కొత్తగా ఇద్దరు స్టేట్ మంత్రులు పదిమందిడిప్యూటీలనియామకం

కేంద్ర రక్షణమంత్రి శ్రీకృష్ణమీనన్

జెనీవానుండి బొంబాయి రాక

బొంబాయి మే 6

భారత రక్షణమంత్రి శ్రీ వి.కె. కృష్ణమీనన్ నేటి ఉదయము జెనీవా నుండి ఇక్కడికి వచ్చారు.

ఇక్కడ విమానాశ్రయములో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అమెరికా ప్రారంభించిన అణుపరీక్షల వల్ల జెనీవాలో జరిగే నిరాయుధీకరణ సంప్రదింపులపై ఎట్టి ప్రభావం పడలేదని బహుశః ఈ సంప్రదింపులు ఒకమాసమురోజుల వరకు వాయిదా పడవచ్చునని ఈలోగా నిరాయుధీకరణ కమిషన్‌కు సంప్రదింపుల వివరాలు తెలుపబడగలవని అన్నారు.

భద్రతా మండలిలో కాశ్మీర్ పై తిరిగి ఎప్పుడు చర్చప్రారంభము కాగలదో తెలియదని మండలి సభ్యులకు భారతదేశ విధానము వివరించబడిందని శ్రీ కృష్ణమీనన్ తెలిపారు.

శ్రీ మీనన్ నేటి మధ్యాహ్నము ఢిల్లీ వెళ్ళారు.

మంగళవారంనాడు కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, మే 6

రాష్ట్రపతి ప్రధాని నెహ్రూ సలహాపై కేంద్ర మంత్రి వర్గంలో మరో ఇద్దరు స్టేటుమంత్రులను, పదిమంది డిప్యూటీ మంత్రులను నియమించారు.

రాష్ట్రపతి భవనమునుండి వెలువడిన ప్రకటనలో ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రాంగపు స్టేటుమంత్రిగా ఓ.వి. అలగేశన్, ఆహార వ్యవసాయ మంత్రాంగములో స్టేటుమంత్రిగా రాం సుభాగ్‌సింగ్ నియమింపబడినట్లు పేర్కొనబడింది.

నేడు నియమించబడిన ఇద్దరు స్టేట్ మంత్రులు పదిమంది డిప్యూటీ మంత్రులు కలుపుకొని కేంద్రమంత్రి మండలి సభ్యుల సంఖ్య 50 కి పెరిగింది- క్రితం మంత్రి వర్గములో అలగేశన్ డిప్యూటి మంత్రిగా ఉన్నారు- ఇప్పుడు స్టేట్ మంత్రిగా తీసుకోబడినారు- రెండవ స్టేట్ మంత్రి రామ్‌సుభాగ్‌సింగ్ కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శిగా పెక్కు సంవత్సరాలు పని చేశారు. డిప్యూటీ మంత్రిగా నియమింపబడిన ఆర్-జగన్నాథరావు ఒరిస్సారాష్ట్రమునకు చెందినవారు- మరోడిప్యూటీ మంత్రి క్యామ్‌నాథ్ ఢిల్లీ మాజీ మేయర్-

కేంద్రమంత్రి మండలిలో బహుశః ఒకరిద్దరు క్యాబినెట్ ర్యాంక్ మంత్రులు నియమింపబడితే నియమింపబడవచ్చుగాని ఇంకా విస్తరించాలని ప్రధాని నెహ్రూకు మాత్రము లేదు- ప్రధాని నెహ్రూ ఆహ్వానాన్ని టి-టి-కృష్ణమాచారి అంగీకరించి మంత్రి మండలిలో చేరే పక్షములో పోర్టుఫోలియోలో మార్పు ఉంటుంది.

నేడు క్రొత్తగా నియమింపబడిన మంత్రులు మంగళవారం ఉదయము ప్రమాణస్వీకారము చేస్తారని తలచబడుతున్నది- ఈరోజు నియామకాలు కలుపుకుంటే కేంద్రమంత్రిమండలిలో 17గురు క్యాబినెట్ ర్యాంక్ మంత్రులు 12గురు స్టేట్ మంత్రులు. 21 మంది డిప్యూటీమంత్రులు ఉన్నారు.

కొత్తగా నియమింపబడిన కేంద్ర డిప్యూటీ మంత్రుల పేర్లు ఇవి:

1 డి-ఆర్- చ్యవన్ రక్షణ మంత్రాంగములో ఉపమంత్రి, 2 సి.ఆర్. పట్టాభిరామన్ ప్లానింగ్ డిప్యూటి మంత్రి, 3 శ్రీమతి మరకతముచంద్రశేఖర్ హోంమంత్రాంగంలో డిప్యూటి మంత్రిణి, 4 జగన్నాథరావు పర్సనల్ ప్లానింగ్ సహాయ డిప్యూటీమంత్రి 5 క్యామ్‌నాథ్ సమాచార ప్రసార శాస్త్రాంగములో డిప్యూటి మంత్రి, 6 డాక్టరు డి. ఎస్. రాజు ఆరోగ్య మంత్రాంగములో డిప్యూటి మంత్రి, 7 దినేశ్‌సింగ్ విదేశ వ్యవహారాల ఉపమంత్రి, 8 బిజుధేశాయ్ మిశ్రా న్యాయశాఖ ఉపమంత్రి 9 బి.భగవతి రవాణాకమ్యూనికేషన్స్ మంత్రాంగపుడిప్యూటిమంత్రిణి. 10 క్యాంధార్ మిశ్రా సమాజాభివృద్ధి పంచాయతీ రాజ్ సహకార ఉపమంత్రి

.....

రాజస్థాన్ డిప్యూటీ స్పీకర్ పదవి

9 మంది నామినేషన్ల దాఖలు

జైపూర్, మే 6

రాజస్థాన్ శాసనసభ డిప్యూటి స్పీకర్ పదవికి మరో ఇద్దరు నామినేషన్లు దాఖల్ చేయడంతో ఈ స్థానానికి పోటీ చేస్తున్నవారి సంఖ్య తొమ్మిదికి పెరిగింది. ఈ తొమ్మిది మంది పేర్లు ఇవి:-

శ్రీమతి ఉమామాథుర్, శ్రీమతి సుమిత్రా, మోతీలాల్ దౌధరి, నారాయణ్‌సింగు (అంతాకాంగ్రెస్) సతీశ్‌చంద్ర అగర్‌వాల్ (జనసంఘం) మానిక్‌చంద్ సురానా (పి ఎస్ పి) సతీశ్‌కుమార్, హజారీలాల్ హరిదత్‌సింగు (ఇండిపెండెంట్లు

రేపే ఈ స్థానానికి ఎన్నిక జరుగుతుంది.

ప్రపంచ ఆరోగ్యసంస్థ 15 వ సభలు

భారత ప్రతినిధివర్గం సభ్యులు

న్యూఢిల్లీ, మే 6

జెనీవాలో ఈనెల 8 వ తేదీనుండి జరుగగల ప్రపంచ ఆరోగ్య సంస్థ 15 వ సమావేశానికి వెళ్లే భారత ప్రతినిధి వర్గానికి మద్రాస్ విశ్వ విద్యాలయ వైస్ చాన్సలర్ డా॥ ఎ లక్ష్మణస్వామి ముదలియార్ నాయకత్వం వహిస్తారు. ఈసమావేశాలు మూడు వారాల పాటు కొనసాగుతవి. భారతప్రతినిధి వర్గంలో ఈదిగువ సభ్యులుంటారు:

శ్రీమతి జయాబెన్ వాజభాయ్‌షా ఎం. పి, డా॥ ఎం. ఎస్. చాదహా డైరెక్టర్ జనరల్ హెల్తుసర్వీసెస్ డా॥ డి. చౌధరి అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ హెల్తుసర్వీసెస్. ఈ సభలలో మలేరియా మశూచి వ్యాధుల నివారణ మానసిక ఆరోగ్య కార్యక్రమం మున్నగునంశాలు చర్చింపబడుతవి.

దండకారణ్య ప్రాజెక్టుక్రింద ఐదు డాముల నిర్మాణం

లక్షఎకరాల సాగుకు నీరు లభ్యం

న్యూఢిల్లీ, మే 6

దండకారణ్య ప్రాంతంలో ఐదు మధ్యరకం డాముల నిర్మాణానికి ప్రాథమిక పనులు చేపట్టబడినవి. ఈ డాముల నిర్మాణం పూర్తిఅయిన తరువాత లక్షఎకరాల భూమికి నీరు ఇవ్వగలవు. వీని నిర్మాణ వ్యయం రు. 5.5 కోట్లు ఉంటుంది.

దండకారణ్య ప్రాజెక్టు క్రింద ఈ డాములు ఉమర్‌కోటె, మాల్కాన్‌గిరి, పరాల్‌కోటె, పొస్టేరు, పాఖన్‌జోర్‌లలో నిర్మింపబడుతవి. మధ్యప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టుకయి 1.5 లక్షల ఎకరాల భూమి సేద్యానికి ఇచ్చాయి- ఇందులో మధ్యప్రదేశ్ 68 వేల ఎకరాలను, ఒరిస్సా 90 వేల ఎకరాల బంజరు భూమిని ఇచ్చింది- ఇప్పటివరకు దండకారణ్యప్రాజెక్టువారు 53వేలఎకరాల భూమిని సాగుకు లాయకు చేశారు- ఇంకో 40 వేల ఎకరాలభూమి 1962-63 కాలములో సాగుకు యోగ్యం చేయబడుతుంది.

పశ్చిమబెంగాల్ నుండి ఇప్పటివరకు 4478 నిర్వాసుల కుటుంబాలు(18317 వ్యక్తులు) వలస వచ్చారు. వీరిలో 8963 కుటుంబాలు గ్రామాలు నిర్మింపబడే స్థలాలకు మారాయి. 50 క్రొత్త గ్రామాలు కట్టబడి వీరిలో 1156ఇండ్లు నిర్మింపబడినవి. ఇంకో 2064 ఇండ్లు నిర్మాణములో ఉన్నవి. ఉమర్‌కోటెలో 4787 ఎకరాలు పరాస్‌గామ్‌లో 208 ఎకరాలు ఆదివాసులకై ఇవ్వడానికి ప్రత్యేకింపబడింది వారాయణపూర్ ప్రాంతములో 2700 ఎకరాల భూమి ఆదివాసులకై సేద్యయోగ్యము చేయబడుతుంది. ఇప్పటివరకు 4 వేల ఎకరాలభూమి ఆదివాసులకు ఇవ్వబడింది. దండకారణ్య ప్రాజెక్టు పథకముపై 1962 ఫిబ్రవరి అఖరువరకు రు 10 కోట్ల ఖర్చయింది.

డాక్టర్ బూర్గులకు రాజ్యసభ సభ్యత్వం

హైదరాబాదు, మే 6

కేంద్ర సమాచార మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంవల్ల ఏర్పడే ఖాళీకి ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ డాక్టర్ బి.రామకృష్ణారావు అభ్యర్థిగా నిలుపుటకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సిఫారసు చేసింది.

మోజంబిఖీలోని భారతీయుల పరిస్థితి

కనుగొనడానికి ఐక్యఅరబ్ రిపబ్లిక్ దౌత్యప్రతినిధికి ఆదేశం

కైరో, మే 6

లిస్బన్‌లోని ఐక్యఅరబ్ రిపబ్లిక్ దౌత్య కార్యాలయంలోని రెండవ కార్యదర్శి వజీహ్ సభ్యత్ మఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం మోజంబిఖి వెళ్ళి అక్కడ నివసించే మూడువేల భారతీయుల స్థితిగతుల కనుక్కోవలసిందిగా ఆదేశించింది.

పోర్చుగీసు వలసలలోని భారత ప్రయోజనాల ఐక్యఅరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం చూస్తున్నది. భారత ప్రభుత్వము మోజంబిఖిలోని భారతీయుల స్థితిగతుల విచారింపవలసినదని ఐక్య అరబ్ రిపబ్లికును కోరింది.

పారిశ్రామిక కార్మికులకు గృహవసతి కల్పన

రు. 45.25 లక్షలతో 1224 ఇండ్ల నిర్మాణం

హైదరాబాదు, మే 6

నవోయ పారిశ్రామిక గృహవసతి పథకంక్రింద 1224 ఇండ్ల నిర్మాణానికి పన్నెండు ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్, బిహార్, గుజరాత్, మద్రాస్, మైసూర్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాలు రాష్ట్రములందు 1963 మార్చిలో మంజూరు చేయబడినవి.

వీరిలో 498 ఇండ్లు ప్రభుత్వ వరముగా కట్టబడితే మిగతావానిలో 640 ఇండ్ల ప్రయివేటు యజమానులు 88 ఇండ్ల సహకార సంఘాలు కట్టుకొనాయి. కేంద్ర నవోయం అప్పు మరియు సబ్సిడీ రూపంలో లభిస్తుంది

వివిధ స్థలాలలో కట్టబడే ఇండ్ల వివరాలు ఇవి:-

గుంటూరు 50, టిసుకుటియా 75, బ్రోచ్ 25, బెలెగోలా 800, మోకమాహ 800, పాండవపూర 200. రూర్కెలా 43, మద్రాస్ 45, నివోలి 44 వెలికువ్వం 41, వరారా 96. ఈ ఇండ్ల నిర్మాణానికి ఆమోదింపబడిన వ్యయం రు. 45 35 లక్షలు.

విమానప్రమాదం

న్యూయార్క్ మే 6

39 మంది ప్రయాణీకులుగల విమానం ఇక్కడికి సమీపంలో ప్రమాదానికి గురైంది వీరిలో 14 మంది చనిపోయారు. 9 మంది తీవ్రగాయాలుపడ్డారు. వీరిలో 14 మంది చనిపోయారు. 9 మంది తీవ్రగాయాలుపడ్డారు.

మంచి సువాసనకి, రుచికి

లంసా చాకొలేట్ టీ

లాసా స్పెషల్ టీ

ఎల్లప్పుడు ఉపయోగించండి

అన్ని పాలులలోను దొరుకును

చైనా నీలగిరి టీ ఎంపోరియం

మొజంజాహీ మార్కెట్, హైదరాబాద్.

(New Standard)

రాష్ట్రంలో అంటువ్యాధులు

హైదరాబాదు, మే 6

ఈసంవత్సరం మార్చి నెలలో రాష్ట్రంలో కలరా వ్యాధి వ్యాపించలేదు. ప్రజారోగ్య శాఖోద్యోగులు వ్యాధి నివారణ చర్యలను తీసుకున్నారు.

విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు, ఆదిలాబాదు, నిజామాబాదు, మహబూబ్‌నగర్ జిల్లాలలోను బృహత్తర హైదరాబాదు నగరంలోను మసూరికం వ్యాధి సోకినట్లు తెలుస్తున్నది ఈ వ్యాధి కృష్ణా, గుంటూరు జిల్లాలలో నెమ్మదిగనంతగా వ్యాపించింది. మొత్తం మీద ఆ నెలలో 470 మందికి ఈ వ్యాధి సోకగా 101 మంది మరణించారు. అంతకు ముందు నెలలో 482 మందికి ఈ వ్యాధి సోకి 118 మంది మృతి చెందారు.

వ్యాధిసోకిన ప్రాంతాలలో 17 114 ప్రాథమిక టీకాలతో సహా 1,28,944 టీకాలు వేశారు.

మార్చి నెలలో రాష్ట్రంలో ఎక్కడా ప్లేగువ్యాధి వ్యాపించలేదు అంతకు ముందు నెలలో చిత్తూరు జిల్లాలో యీ వ్యాధి నలుగురికి సోకి ఒకడు మరణించాడు. ప్లేగుకు నిలయమైన ప్రాంతాలలో అనేక రక్షణ చర్యలను తీసుకున్నారు హైదరాబాదు జ్వర చికిత్స ఆస్పత్రిలో 90 మంది డిఫీరియా రోగులను చేర్చుకొనగా అందులో ముగ్గురు మరణించారు. ప్లేగు జ్వరం వచ్చిన 2 మందిని కూడా ఈఆస్పత్రిలో చేర్చుకున్నారు.

గండిపేట కేంద్ర ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవము

హైదరాబాదు మే 6

గండిపేట కేంద్ర ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవము ఈ మధ్య వైభవముగా జరుపబడినది విధాన కమిటీ అధ్యక్షులు శ్రీ బక్కప్ప కార్యక్రమాన్ని ప్రారంభించిరి. శ్రీ మున్నా నిహ స్థానిక నీటి సరఫరా శాఖాధికారి సభకు అధ్యక్షత వహించారు సంస్థ ప్రధానోపాధ్యాయులు వార్షిక నివేదిక చదివేరు. అనంతరము స్థానిక పోలీసు ఇన్స్పెక్టర్ ఆటపోటీలలో నెగ్గిన విద్యార్థులకు బహుమతులు ప్రదానము చేసిరి విద్యావశ్యకత పాఠశాలాభివృద్ధిని గూర్చి శ్రీ దుర్గయ్య ఉపన్యసించి- సాయంత్రం 7—30 గం॥ నుండి సాంస్కృతిక కార్యక్రమములు జరిగినవి- శ్రీ ఎం. జగ్గయ్య కృతజ్ఞతలు తెలిపారు.

16"

డీలక్స్ ఏ.సి. అనిలేటింగ్



అందచందాల

ఉషా

టేబిలు ఫ్యాన్

సొగసైన స్టీములైను గార్డు.

వేర్వేరు రంగులలో దొరకును.

ఆది జే ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్

ఏజంట్లు;

(a) మెసర్స్. ఉషా సేల్స్ ప్రయివేట్ లిమిటెడ్ 67-3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

(b) మెసర్స్: నథూలాల్ జి 37-A రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

ఆంధ్రప్రదేశ్‌లో సెనగ పంట

హైదరాబాదు, మే 6

ఆంధ్రప్రదేశ్‌లో 1961-62 సంవత్సరంలో 2,55,100 ఎకరాలలో సెనగ పంట వేసినట్లు అంచనా. అంతకు ముందు సంవత్సరం 2,48 800 ఎకరాలలోనే వేయడంతో 1961-62 లో మూడు శాతం పెరిగింది. గత ఐదేళ్లలో సెనగ పంట 2,89,9 0 ఎకరాలలో వుండింది దీనితో పోల్చి చూస్తే ప్రస్తుతపు అంచనాలో 5 శాతం తగ్గుదల కనిపిస్తున్నది.

తెలంగాణా ప్రాంతంతో పోల్చి చూస్తే సెనగ పంటకు ఆంధ్రప్రాంతంలో సాగుచేసిన భూమితక్కువగా వుంది. మొత్తంరాష్ట్రంలోని పంటలో 56 శాతం గుంటూరు, కర్నూలు, హైదరాబాదు, నిజామాబాదు, మెదక్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాలలో వుండుతుంది చిత్తూరు జిల్లాలో యీ పంట వున్న ప్రాంతాన్ని అత్యధికం చేయడం జరిగింది. శ్రీకాకుళం, తూర్పుగోదావరి, నెల్లూరు, కడప జిల్లాలో సెనగ పంటకు అంతకు ముందు సంవత్సరం వేసినన్ని ఎకరాలలోనే వేశారు. అనంతపూర్, మెదక్, ఆదిలాబాదు జిల్లాల్లో పంట తగ్గిందని రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలలో సెనగ పంట పెరిగిందని అంచనా.

కృష్ణా జిల్లాలో సెనగపంట కోతల సమయంలో నీరు నిలిచినందున నష్టమయింది. గుంటూరు జిల్లా మంచి చాలినంత తేమ లేనందున పంట కొన్ని ప్రాంతాలలో వెర్రి తిన్నదని తెలుస్తున్నది. అనంతపూర్ జిల్లాలో అవసరమైన వర్షపాతం లేనట్లు తెలుస్తున్నది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో పంట కోతలు పూర్తయినట్లు తెలుస్తున్నది

రాష్ట్రంలో ఈ ఋతువులో మామూలు పన్నులన్న 56 శాతం వరకు అయినవి- ఈ ప్రాతిపదికపై 1961-62 కు రాష్ట్రంలో మొత్తం ఉత్పత్తి 27,8 0 టన్నుల వరకు వుంటుంది- గత సంవత్సరం ఇదేకాలానికి 28,700 టన్నులు మాత్రమే అయినందున యీ సంవత్సరం మూడు శాతం పెరిగింది- గత ఐదేళ్ల సగటు ఉత్పత్తి అంచనా 28 5వ0 టన్నులు కాగా ప్రస్తుత సంవత్సరంలో 7 శాతం తరుగు కనుపిస్తున్నది-

.....

వెనిజులాలో తిరుగుబాటు

ప్రెసిడెంట్ చే రాజ్యాంగం రద్దు

కారకాస్, మే 6

కారకాస్‌కు 700 కిలో మీటర్ల దూరానగల కారుపానో పారిజన్‌లో మొన్న సంభవించిన తిర్గుబాటుదృష్ట్యా వెనిజులాలో రాజ్యాంగం రద్దుచేయబడింది. ఇక్కడ నౌకాశాఖ కెప్టెన్ మోలినా నాయకత్వాన తిరుగుబాటు జరిగింది.

విదేశాలు- బహుశా క్యూబా- ఈ పరిస్థితిలో జోక్యం కలగించుకోకుండా ఉండేందుకు పశ్చిమత్వ దళాలు కారుపానో విమానాశ్రయంమీద బాంబులు వేశాయి.

రాజ్యాంగాన్ని రద్దుచేస్తూ అధ్యక్షుడు రోములో బెంటంకోర్టు గత రాత్రి బ్రాడ్‌కాస్టు చేశాడు- ఈతడు 1959 నుండి అధ్యక్షుడుగా ఉంటున్నాడు.

కారకాస్ (రాజధాని)లో కూడా నిన్న పాయంత్రం కార్మిక వాడలలో కొంతఆందోళనలు రేగాయి. గృహదహనాలు జరిగాయి.

—...

జాతీయ వ్యాయామ విద్యా కళాశాల

హైదరాబాదు, మే 6

భారతప్రభుత్వంవారు 1957 సంవత్సరంలో గ్వాలియరులోలక్ష్మీబాయి వ్యాయామ విద్యాకళాశాలను ఆరంభించి జాతీయ కళాశాలగా రూపొందించారు. గవర్నర్ల సంఘం ఒకటి ఈ కాలేజీని నిర్వహిస్తున్నది. ఈ కళాశాల వ్యాయామ వినోదవృత్తి విషయాలలో అత్యున్నత యోగ్యతగల నాయకులను తయారుచేస్తుంది. ఇది విక్రమ విశ్వవిద్యాలయానికి అనుబంధనంస్థగా ఉంది- ఇక్కడి కోర్సును విజయవంతముగా పూర్తిచేసే వారికి వ్యాయామ విద్యలో పట్టభద్ర సర్టిఫికెటు ఇవ్వబడుతుంది- కళాశాలకు 150 ఎకరాల ఆవరణ ఉంది- భోజన, వసతి సౌకర్యాలు అన్నీ ఇందులో ఉన్నాయి-

హైస్కూలు సెకండరీ లేదా ప్రీయూనివర్సిటీ, సీనియరు సేంబ్రిడ్జి లేక ఇంటర్మీడియట్ పరీక్షలో ఉత్తీర్ణులైన వారు ఈకళాశాలలో చేరడానికి అర్హులు- వ్యాయామవిద్యలో సర్టిఫికెటు ఉన్నట్లయితే హైస్కూలు పరీక్ష ప్యాసు అయిన వారు కూడా ఇందులో చేరడానికి అర్హులు- ఇతర వివరాలను కళాశాల ప్రిన్సిపాలునుంచి పొందవచ్చును-

వేసవిలో కూడా ఎక్కువ కోడిగ్రుడ్ల ఉత్పత్తి

అనుసరింపదగిన మార్గాలు

ఇది వేసవి కాలం మండుటెండలతో పాటు వడగాల్పులను కూడా రుచిచూస్తాం ఈవేసవి కాలంలో కోళ్ళు చాల తక్కువగా గ్రుడ్లుపెడతాయి. కాబట్టి కోళ్ళను పెంచేవారికి గుడ్ల అమ్మకంద్వారా వచ్చే ఆదాయం వేసవికాలంలోచాలతగ్గిపోతుంది.

సాధారణంగా జనవరి, ఫిబ్రవరి మాసాలలోనే గ్రుడ్లు చెక్కువగాపొదగవేసే అలవాటున్నది జనవరి, ఫిబ్రవరి మాసాలలో పొదగవేసినపుడు పుట్టే కోడి పిల్లలు పెరిగి పెద్దవై, అందు పెట్టలు ఆగస్టు, సెప్టెంబరు నెలలవాటికి గ్రుడ్లు పెట్టడం ప్రారంభిస్తాయి అప్పటినుండి శీతకాలం చివరి వరకూ గ్రుడ్లను పెడుతూనేవుంటాయి వీటిలో అనేకం తక్కువగా గ్రుడను పెట్టే కోళ్ళు, కొవుంపట్టిన కోళ్ళూ వేసే కాలం ప్రారంభమవగానేఅవి గ్రుడ్లు పెట్టడం మానేస్తాయి. అందువలనవేకొద్ది కోళ్ళు మాత్రమే వేసవి కాలంలో అంటే మార్చి నుండి జూన్ వరకూ చాల తక్కువగా గ్రుడ్లు పెడతాయి.

అనేక కారణాలమీద ఒక కోడి పెట్టే గ్రుడ్లసంఖ్యఆధారపడివుంటుంది అందు జాతి పరియైనదిగా వుండాలి వేరే ముఖ్యమైనవి. పక్కటి వెలుతురు, ఆరోగ్యకరంగా నుండే గూళ్లు, సరియైన తిండి, తగు అలవా పాలవా బట్టి కూడా కోళ్లు పెట్టే గ్రుడ్ల సంఖ్య ఆధారపడి వుంటుంది. పైన చెప్పిన సౌకర్యాలన్నిటిని కలుగజేసినపుడు, మామూలుగా సంవత్సరానికి 8 నుండి 90 గ్రుడ్లను మాత్రమే పెట్టే కోడి, 200 వరకూ పెట్టడానికవకాశముంటుంది.

కోళ్ళకు సరియైనతిండి

కోళ్ళు ఎక్కువగా గ్రుడ్లుపెట్టాలంటే, వాటికి సరిపడే తిండి, సరియైనది పెట్టాలి. ఒక్కొక్కపుడు వాటికవసరమైన, గోధుమ తవుడు లేక వరి తవుడు, పచ్చిమొక్కజొన్నలు మొదలైన ధాన్యాదులుగల తిండి లభ్యం కాకపోవచ్చు! అలాంటపుడు వీటి స్థానంలో వీటికి సమానముగానుండే మంచి తిండి నందివ్వాలి ఇంత కంటే తక్కువ రకపు తిండి పెట్టరాదు మామూలుగా పెట్టేతిండిని ఆకస్మాత్తుగా ఆపి, మరో కొత్తరకపు తిండిని పెడితే ఆపెట్టలు తక్కువగా గ్రుడ్లుపెడతాయి. అందులో కొన్నికోళ్ళుగ్రుడ్లు పెట్టడం మానివేసి, వేసవివచ్చేసరికి పొదగడం ప్రారంభిస్తాయి. సంవత్సరంలో మిగతా రోజులలో (కంటే) తిన్నంతగా, వేసవిలోకోళ్ళు తిండి తినలేవు పొడగానుండే తిండి అయితే వేసవిలో మరీ తక్కువగా తింటాయి. అందుచేత అలాంటి పొడి తిండిమీద కొద్దిగా నీళ్ళుచల్లి, దానిని రక్కగా కలపాలి. ఇలాంటి తడిచేసిన తిండికి మాంసపు తుక్కును కలిపితే అదిచాల మంచి ఆహారంగా తయారవుతుంది కోళ్ళకు మరీ పొద్దెక్కిన తర్వాతగాక ఉదయం పదగంటల లోపలనే తిండి పెట్టేటప్పుడు పొడిగానుండే తిండికి మాంసపుతుక్కును కలిపి పెట్టవచ్చును

అలవా, పాలవా

సాధారణముగా, మార్చి మాసం నుండి ఎండలు ముదిరి వేసవి ప్రారంభమవుతుంది. ఏప్రిల్, మే మాసాలలో వేసవి మరింత విజృంభిస్తుంది. వడగాల్పులు వీస్తాయి. ఈ కాలములో కోళ్ళను పెంచేవారలు అతిజాగ్రత్తగా వుండాలి. వేసవి దినాలలో కోళ్ళు నోళ్ళు తెరచి, రెక్కలువిప్పి ఎగరొజుతూ వుంటాయి. ఆ విధంగా కొంత ఉపశమనం పొందటానికిప్రయత్నిస్తాయి. అసలు కోళ్ళశరీరం ఉష్ణంగా గత కాల పెద్దుగా వుంటుంది కోళ్ళకు చెమట గ్రంధులుండవు. అందుచే ఎండకాలంలో కోళ్ళు మరీ యిబ్బంది పడిపోతాయి. ఈకాలంలో ఎండలనుండి, వడగాల్పులనుండికోళ్లను రక్షించాల్సిన అవసరం ఎంతో వుంది

చల్లటి కోళ్ళ గూడు

ఇనుపబద్దీల చట్రానికి, తీగెలెల్లెడను అమర్చిన కోళ్ళ గూటికి, పైన వరిగడ్డితో చేసిన తడికలను కప్పుగా ఏర్పాటుచేసిన, ఆ గూటిలోపల చాల చల్లగా వుంటుంది. బయటనుండి వీటి వడగాల్పులను, గూటిలోనికి రాకుండా చేయటకుగాను, గట్టిగానుండె వెడుతు తడికల లాంటివాటిని ఆ దిక్కున అడ్డంగా కలబెట్టాలి. తరచుగా యీ తడకలపై నీళ్ళు చల్లుతూవుంటే చాల మంచిది అలాగే గూటిలో పలగోతిలో కూడా నీళ్ళు కొద్దిగా చల్లుతూవుంటే లోపల చల్లగా వుంటుంది.

కోళ్ళ గూళ్ళు ఎక్కువగా వుండిన చోట్ల, మట్టి రెట్లలాంటి వాటిని వాటి పైంచితే వేసవిలో కోళ్ళకు చక్కటి నీడ లభించుటయేగాక, చల్లగా కూడ వుంటుంది 100 అడుగులు × 100 అడుగుల వైశాల్యంగల ప్రదేశంలో ఎనిమిది రెట్లను వాటి పెంచితే సరిపోతుంది. అక్టోబరు, నవంబరు మాసాలలో గనుక ఈరెట్లకొమ్మలను సరిపేస్తే మరు సంవత్సరంమార్చి మాసానికి అవి చిక్కగా రెమ్మలూ ఆకులూ వేస్తాయి.

వేసవికాలంలో, కోళ్ళను పెంచే ప్రాంగణంలోనే గాకుండా, ఆప్రాంగణం చెలువల కూడా పరిపడినన్ని గూళ్ళనుంచితే మంచిది కోళ్ళుగ్రుడ్లు పెట్టడానికి కోసు ఏర్పాటుగల గూళ్ళను ఉపయోగించుటఉత్తమంగా వుంటుంది గ్రుడ్లు పెట్టడానికి కోళ్ళు యిలాంటి గూళ్ళలో చేరినపుడు, వాటంతటవి మెలకలు తిరిగి రావడానికి వీలు (తలుపు మూయబడివుంటుంది) పడదు గనక. గ్రుడ్డుపెట్టెంటనే తలుపు తెరిచి, ఆ కోడిని బయటకు వదిలివేయాలి. లేకపోతే పెట్టిన గ్రుడ్డును కోడి పగలకొట్టేస్తుంది

వేసవి కాలంలో కోళ్ళకు తిండి పెట్టే కొయ్య తొట్టెలను ఎక్కువగా వుంచాలి చల్లగానుండే స్వచ్ఛమైన నీటిని కావలసినంత మేర వాటికందివ్వాలి. నీటితొట్టెలలో పగటిపూట పరితి వాలుగు గంటలకొకసారి, పాచి నీటిని తీసి మంచి నీటిని పోయాలి మేలు రకపు పెద్ద పెద్ద గ్రుడ్లు కోళ్ళు పెట్టాలంటే వాటికి మంచి మన్నపు రాళ్ళపొడిని కూడా పెట్టవలసి వుంటుంది.

పొదుగుడు కోళ్లు

కోడి పొదుగేటప్పుడే గ్రుడ్లను పొదగ వేయవచ్చు! కోళ్ళుపొదుగుట వలన కొంత నష్టం సంభవిస్తుంది పొదుగుడుకు వచ్చేకోడి గూడ్లు పెట్టినప్పటికీ, ఆ గ్రుడ్లలోని సొన చాల తక్కువగా వుంటుంది. అ తేగాక అసొన కుదించుకపోయి వుంటుంది. కోళ్ళలో పొదుగుడు తనాన్ని వదిలించి వాటిని గ్రుడ్లుపెట్టేట్లు చేయవచ్చు.

పొదిగేకోడిని గ్రుడ్లు పెట్టేటట్లు చేయుట

కోళ్ళను ప్రత్యేకమైన గూళ్ళలో పెట్టి వాటిపొదుగుడుతనాన్ని పోగొట్టవచ్చు. ఇలాంటి గూటి అడుగుభాగం రెక్కలతో తయారు చేయబడివుంటుంది. ఈ రెక్కల మధ్య విడిచిన సందులగుండా చల్లటిగాలి ప్రసారమవుతుంది. అందు మూలముగా ఆ గూటిలోని వాతావరణము చల్లగా వుంటుంది. ఇలాంటి చల్లటి వాతావరణమువున్న ప్రత్యేక గూటిలో పొదిగే కోడిని ఒకవారము రోజులుంచిన ఆ కోడిని పొదుగుడు వదలిపోతుంది. అప్పుడా కోడికి మాంసకృత్తులెక్కువగానున్న తడి తిండిని ఎక్కువగా పెట్టిన, ఆకోడి సక్రమంగా మళ్ళీగ్రుడ్లు పెట్టుట ప్రారంభిస్తుంది.

తెగుళ్ళనుండి రక్షణ

వేసవి వాతావరణములో గ్రుడ్లు పెట్టే కోళ్ళకు తెగుళ్ళు ఎక్కువగా వచ్చి చచ్చిపోవుట సాధారణముగా జరుగుతూ వుంటుంది. తెగులు తగిలిన వాటిలో ఒకటి, అరా బ్రతికినా అది సరిగా గ్రుడ్లుపెట్టలేదు

సాధారణముగా కలరా, మశూచి తెగుళ్ళు కోళ్లనెక్కువగా పట్టుకుంటున్నాయి. అలాగే పడబెళ్ళు తగిలి మరికొన్ని చనిపోతున్నాయి ఆ విధముగా ఎంతో నష్టము సంభవిస్తుంది

కోళ్ళు ఎక్కువ కాలము పొదుగుడు గూళ్ళలో ఉండుట వలనూ లేక కోళ్ళను కొట్టి బాగాలో క్రిక్కిరిసి వుంచేటట్లుగా మందవేయుట వలనను, వాటికి పురుగులు పడతాయి వేసవిలో ఈ పురుగుల బెడద మరింత ఎక్కువగా వుంటోంది. ఇలాంటి పరిస్థితులలో కోళ్ళను పెంచేవారలు, దగ్గరలో నున్న పశువుల ఆస్పత్రికి వెళ్ళి ఆ డాక్టరు సహాయము, సలహాలు తీసుకోవాలి. కోళ్ళకు పేలుపడితే 20 పాళ్ళ కర్బోలిక్ పౌడరుకు ఒకపాలు కొవ్వున డి-డి-టి-మందుపొడి కలిపి దానిని కోళ్ళపై చల్లాలి. అనేకసార్లుగా వుండే ప్రదేశంలో కోళ్లను పెంచినపుడే, ఆ కోళ్ళను తెగుళ్ల నుండి రక్షించుటకు వీలుపడుతుంది

జనవరి, ఫిబ్రవరి మాసాలలో పొదగవేయగా గ్రుడ్లనుండి బయలు పడిన కోడిపిల్లలు, (పెట్టలు) మరు సంవత్సరము వేసవి (మే, జూన్) లో మాటికి 8) పాళ్ళు మేర మాత్రమే గ్రుడ్లుపెట్టగల్గుతాయి కాగా మార్చి, ఏప్రిల్ మాసములందు (ఆలస్యంగా) పొదగవేసినపుడు పుట్టే పిల్లలు మరు సంవత్సరము వేసవిలో విడవకుండా గ్రుడ్లు పెడతాయి. అలాగే ఆగస్టు నుండి అక్టోబరు మాసము వరకూ పొదగవేసినపుడు పుట్టిన పిల్లలు మరు సంవత్సరము మార్చి, ఏప్రిల్ మాసాలలో గ్రుడ్లు పెడుతూ వేసవికాలమంతా కూడా గ్రుడ్లను పెడతాయి-



కోళ్ళ ఆలవా పాలవా సరిగా చూస్తే వీరుకూడా యిలాంటి పెద్ద పెద్ద గ్రుడ్లను వేసవిలో కూడా పొందవచ్చును.



ఇలాంటి కోళ్ళ గూడు చాల చల్లగావుండేటట్లు చేయవచ్చును. ఇలాంటి గూటిలో పేలబాధ వుండదు.

వండిన మాంసపు తుక్కును తడితిండిలో కలిపి కోళ్లకు దండిగాపెట్టాలి

శీతకాలంలో వలె వేసవి కాలంలోకూడా కోళ్ళు గ్రుడ్లు పెట్టాలంటే?

శీతకాలములో వలె వేసవి కాలములో కూడా కోళ్ళు గ్రుడ్లు ఎక్కువగా పెట్టాలంటే పైన వివరించినటుల గ్రుడ్లను జనవరి, ఫిబ్రవరి మాసాలలోగాక మార్చి, ఏప్రిలు మాసాలలో పొదగవేయాలి. అలాగే ఆగస్టు, సెప్టెంబరుమాసాలలో కూడా పొదగవేయాలి. దీనికి తోడుగా ఈ క్రింది జాగ్రత్తలను తీసికోవాలి.

(1 ఎండ నుండి, వడగాల్పులనుండి కోళ్ళను కాపాడాలి.

(2 కోళ్ళను, గూళ్ళను అప్రాంగణాన్ని శుభ్రముగా వుంచాలి.

(3) కోళ్ళకు మింగుడుపడే మంచి ఆహారాన్ని లేక పోషణ పదార్థాలెక్కువగానున్న తిండిని పెట్టాలి.

(4) స్వచ్ఛమైన నీటిని త్రాగటానికి అవసరమైనంత మేర వుంచాలి.

(5) కోళ్ళకు తెగుళ్ళు రాకుండా కాపాడాలి.

ఇన్ని జాగ్రత్తలు తీసికున్నప్పుడే కోళ్ళనుండి ఎక్కువ లాభము సంపాదించడానికి "వీలుపడుతుంది కోడి గ్రుడ్లను ఉత్పత్తి చేసే యంత్రము" అని తెలుసుకొంటే ఆ యంత్రాన్ని సరిగా పని చేయించి, ఎక్కువ గ్రుడ్లను వుత్పత్తి చేయాలంటే పైన వివరించిన సలహాలు ఆచరించాల్సి వుంటుంది.

—....

పమిడిమర్రులో విద్యుచ్ఛక్తి సరఫరా

గుంటూరు, మే 6

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకాలోని పమిడిమర్రు గ్రామంలో ఒక పారిశ్రామిక సంస్థకు, ఒక వ్యవసాయ క్షేత్రానికి, 22 ఇళ్లకు, 20 వీధి దీపాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి విద్యుచ్ఛక్తిబోర్డు ఛీఫ్ ఇంజనీరు ఒక్క పథకానికి అనుమతించారు. తత్సంబంధమయిన ఖర్చులకై ఛీఫ్ ఇంజనీరు 2,120 రూపాయలు కూడా మంజూరుచేశారు

రాక పోకలు

ఆర్థిక శాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మే 9 వ తేదీ ఉదయము విమానంలో కోయంబత్తూరుకు బయలుదేరివెళ్ళి అక్కడినుండి ఊటీకి వెడతారు. ఆయన మే 20 న తిరిగి వస్తారు.

న్యాయ, సమాచారశాఖల మంత్రి శ్రీ పి.వి నరసింహారావు మే 9వ తేదీ రాత్రి విజయవాడకు బయలుదేరివెళ్ళి అక్కడినుండి గుంటూరు, కాకినాడ తెనాలివెళ్ళి మే 11వ తేదీ ఉదయం హైదరాబాదుకు వస్తారు.

పరిశ్రమలమంత్రి డా॥ ఎం.ఎస్-లక్ష్మీనరసయ్య మే 10 వ తేదీ ఉదయము అల్వాల్ నుంచిఇబ్రహీంపట్నానికి బయలుదేరి వెడతారు ఆయన (ఇదివరకు తెలిపినట్టు 10వ తేదీన గాక) 11 వ తేదీ రాత్రికి అల్వాల్ తిరిగి వస్తారు.

.....

శ్యామాశాస్త్రి ద్వితీయ శతాబ్దిఉత్సవం

ఢిల్లీలో శ్రీ కానుంగో అధ్యక్షతన నిర్వహణ

న్యూఢిల్లి, మే 6

రవీంద్ర భవన్‌లో సంగీత నాటక అకాడమీవారు యేర్పాటు చేసిన కార్యక్రమంలోకర్ణాటక వాగ్గేయకారుడుశ్రీ శ్యామాశాస్త్రిద్వితీయశతాబ్ది ఉత్సవము జరుపుకొనబడింది. ఈకార్యక్రమానికి కేంద్ర పరిశ్రమల మంత్రి నిత్యానంద కానుంగో అధ్యక్షతవహించారు. ఎక్కువ మంది యువకులు శాస్త్రీయ సంగీతాన్ని అభ్యసించాలని కోరారు. టి.యల్ వెంకటరామయ్యర్ నెల్లూరు శ్యామాశాస్త్రి త్యాగరాజు. ముత్తుస్వామి దీక్షితర్ రచనలే దక్షిణ భారతంలో శాస్త్రీయ సంగీతాన్ని అధికప్రచారంలోకి తెచ్చాయని తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సరికొత్త చర్యలు

కృష్ణమాచారి రిపోర్టులో సూచింపబడే అవకాశం

న్యూఢిల్లి మే 6

అభివృద్ధి కార్యక్రమాల అమలుకై జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పరిపాలనా యంత్రాంగంలో చురుకు కలిగించడానికై తగుచర్యలనుప్లానింగ్ కమిషన్ మాజీ డిప్యూటీ చైర్‌మన్ వి. టి. కృష్ణమాచారి ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేసే నివేదికలో సూచించగలరు.

కేంద్రహోం మంత్రాంగం మరియు ప్లానింగ్ కమిషన్ సలహాపై పదిహేను నెలలక్రితం వి. టి. కృష్ణమాచారి తగు పరిశీలనలేసి ఈ నివేదికను సిద్ధం చేస్తున్నారు

ఈ రిపోర్టులో ఏటా రిక్రూటుచేసుకునే ఐ. ఎ. ఎస్. ఆఫీసర్లను మరో 25 శాతానికి పెంచాలని సూచించబడుతుందని భావించుతున్నారు. ఇప్పుడు ఏటా జరిగే 70 లేక 80 మందికాక కనీసం వందయినా ఐ. ఎ. ఎస్. ఆఫీసర్ల రిక్రూట్‌మెంటు జరుగాలని వీరి అభిప్రాయమై ఉన్నది. మరొకటి ఈ విధముగా రిక్రూటు చేసుకునే వారికి అనుభవజ్ఞులగు ఐ. ఎ. ఎస్. ఆఫీసర్ల క్రింద ప్రత్యక్ష శిక్షణను ఇవ్వడం. వీరి శిక్షణకాలములో మూడు నెలలవరకు అడిషనల్ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లుగా వేయాలని సూచన చేయబడగలదు.

—.—

భారత అధ్యక్ష ఎన్నికలు

పాల్గొనకుండుటకు సోషలిస్టుపార్టీ నిర్ణయం

వారణాసి, మే 6

రేపు జరుగనున్న అధ్యక్ష ఎన్నికలో పాల్గొనవద్దని సోషలిస్టు ఎం- పిలు, ఎం- ఎల్- ఏలు అందరికి అఖిల భారత సోషలిస్టుపార్టీ చైర్మన్ రాజ్‌నారాయణ్ ఆదేశించారు-సోషలిస్టు పార్టీ అధ్యక్ష ఎన్నికలకు తన అభ్యర్థిని నిలుపలేదని పోటీచేస్తున్న వారిలో సోషలిస్టు పార్టీ సిద్ధాంతాల ఆచరణకు పూనుకొనేవారు లేనందున ఈ ఎన్నికలలో పాల్గొనవలసిన అగత్యం సోషలిస్టు ఎం పిలు, ఎం-ఎల్-ఎలకు లేదని వీరు సూచించారు.

.....

నల్లగొండ జిల్లాలో పంచవర్ష ప్రణాళికల ప్రచారం

జిల్లా పౌరసంబంధాల శాఖచే

నల్లగొండ, మే 6

పంచవర్ష ప్రణాళికల పథకాల అమలువల్ల ప్రజలలో ఆసక్తిని పెంపొందింపచేయుటకు వారిని దానిలో భాగస్వాములను చేయుటకు నల్లగొండ జిల్లా పౌరసంబంధాల శాఖ 1961-62 లో ప్రణాళికాంశాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు తెలుపుటకై వివిధ రీతులలో కృషి చేసింది. ప్రణాళికల ప్రచారం ప్రజల వాకర్షించుటకై చలనచిత్ర ప్రదర్శనాలను, సంగీత నాటక జానపద నృత్య కార్యక్రమాలను, నమ్మప్రదర్శనాలను, బహిరంగసభలు, వర్తకాశాగోష్ఠులను యీశాఖ నిర్వహించింది. వీటి ద్వారా పంచవర్ష ప్రణాళికల ద్వారా సాధించిన ప్రగతిని ప్రణాళికల లక్ష్యాలను ప్రచారం చేయటము జరిగింది తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రచార కార్యక్రమం నిర్వహణకు జిల్లాలో స్వతంత్ర ప్రతిపత్తి గలజిల్లా సమాచార కేంద్రం నల్లగొండజిల్లాలో నెలకొల్పబడినది ఈ కేంద్రంలో దేశ, రాష్ట్ర జిల్లా గ్రామాల స్థాయిలో ప్రణాళికల అభివృద్ధికి సంబంధించిన వివరాలు భోగట్టా అందుబాటులో వుంచబడినది. ఈ కేంద్రంతోపాటు జిల్లాలో 10 బ్లాక్ సమాచార కేంద్రాలు నిర్వహించబడుచున్నవి వీటికి సమాచారానికి అవసరమయ్యే సామగ్రి (వస్తువులు) సరఫరా చేయబడినవి.

.....

ఎలిమెంటరీ స్కూలు నూతన భవన ప్రారంభోత్సవం

పందల పర్రు గ్రామంలో

హైదరాబాదు, మే 6

పశ్చిమ గోదావరిజిల్లా పందలపర్రు గ్రామంలో కొత్తగా నిర్మించబడ్డ ఎలిమెంటరీ పాఠశాల భవనానికి నిడదవోలు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పి. శాంతి విశ్వనాథం ఈనెల 8న ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భముగా ఆ రిగిన బహిరంగ సభకు పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీఅల్లూరి బాపిరాజు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కె. మార్కండేయులు. ఇ. అప్పారావు సభలో ఉపన్యసించారు.

నిజామాబాదు జిల్లాలో అగ్నిప్రమాదాలు

(గోలకొండ పత్రిక ప్రతినిధి)

నిజామాబాద్, మే 6

ఈనెల 25 తేదిమధ్యాహ్నము బోధన్ తాలూకాలో మన్నురాయకూరు క్యాంపులో 14 పూరిగుడిసెలు, 10 కుపులబొగ్గు కగడ్డివాములు అగ్నికి ఆహుతి అయినట్లు వార్తఅందినది. ఇట్టి సంఘటనలో మూడు సంవత్సరముల బాలుడు మృతిచెందాడు. పై విషయం ముగ్గురు బాలురుమ్యాచ్ కాక్సుతో ఆడుకుంటుండగా అగ్ని తగిలినదని చెప్పబడుచున్నది- ఇట్టి వార్త నిజామాబాద్ ఫయిర్ ఆఫీస్‌కు అందిన వెంటనే వెళ్ళి తగుజాగరూకతతో దాదాపు రాత్రి మూడుగంటల వరకు పనిచేసి తిరిగి నిజామాబాద్ వచ్చినదని తెలిసినది. దాదాపు 25వేల ఆస్తి నష్టమయినదని అంచనా వేయబడినది.

నిజామాబాదులో

నిజామాబాద్ పట్టణములో నున్న గుర్రు బాధిలో కూడ 15 గుడిసెలు కాలిపోయినాయి. నష్టము 5 వేలు అని అంచనా వేయబడినది.

పోచంపాడులో

గతనెల 29వ తేది పోచంపాడు ప్రాజెక్టు ఆవరణలో మధ్యాహ్నము 2 గంటలకు ఎన్మిదిగుడిసెలు అగ్నిలో దగ్ధమయినాయి. ఇండ్లు యజమానులు పనుల పై వెళ్ళుటచే వీలాంటి పొమానులు బయటపడలేదు. దాదాపు 10 కుటుంబములకు తీరని నష్టమయినదని తెలిసినది.

నిజామాబాదులో దొంగల బెడద

నిజామాబాద్‌లో దొంగల బెడద మితిమీరి పోతున్నదని పలు వీధుల నుండి వార్తలు అందుతున్నాయి, ముఖ్యంగా రెండవ నంబర్ పోలీసు స్టేషన్ ఆవరణలో వారంలో రెండు మూడు ఇండ్లయందు దొంగతనాలు జరిగుతున్నాయి, సంతకార్ మండిరం, కాసగల్లిలలో వెరుపగా రెండు రోజులు దొంగలువడికొంతకొక్కము, వస్త్రములను ఎత్తుకొని పోయారని తెలిపినది పోలీసు అధికారులకు ఇట్టి విషయం తెలియపరిచినట్లు తెలిసినది. కాని దొంగలముఠా యథావిధముగా తమ కార్యక్రమమును కొనసాగించుచున్నది, నిజామాబాద్ పౌరులు దొంగలభయముతో ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారుల

అవినీతి చర్యలకు పాల్పడిన రాష్ట్ర ఉద్యోగులకు శిక్షలు

హైదరాబాదు, మే 6

అవినీతికరంగా ప్రవర్తించినందున వ్యభుత్వ ఆస్పత్రిలోని ఒక అసిస్టెంటు సర్జన్‌ను ఉద్యోగము నుంచి తొలగించారు.

హైదరాబాదు వాటర్ వర్క్సు శాఖలో పనిచేస్తున్న ఒక పురపాలక సంఘంఉద్యోగిని-ఇతర కార్యాలయాలకు చేస్తున్నాడని ఉద్యోగంనుంచితో లగించవడమేగాక భవిష్యత్‌లో ఏ ప్రభుత్వ శాఖలో కూడా చేరడానికి వీలులేకుండా బర్తరఫ్ చేశారు. అవినీతి చర్యలకు దిగినందున ఒక పోలీసు ఇన్‌స్పెక్టరును ఉద్యోగంనుంచి నిర్బంధ పదవీ విరమణకు ఉత్తర్వు నిచ్చారు. ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్‌లను మందలించారు. ఒక సబ్ ఇన్‌స్పెక్టరుకు రెండు సంవత్సరాల కాలనిర్ణయంతో రెండు దశలలో జీతాన్ని తగ్గించారు. అలాగే ఒక సి-డబ్ల్యు-డి- సూపర్‌వైజర్‌కు మొదటి ఇంక్రిమెంటును ఐదు సంవత్సరాల పాటు ఆపివేశారు.

లంచాలు తీసుకుంటుండగా ఇద్దరు గెజిటెడ్ ఉద్యోగులను అవినీతి నిరోధక శాఖ అరెస్టుచేసింది. ఆ కేసులు విచారణ జరుగుతున్నాయి. ఒక గెజిటెడ్ ఉద్యోగి, ఒక డిప్యూటీ తహసీల్దారు, ఒక పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు పరిశ్రమలశాఖలోని ఒక సీనియర్ ఇన్‌స్పెక్టరు, రెవిన్యూశాఖలోని ఒక ఫీల్డు మాపర్‌వైజర్, సెంట్రల్ అక్సైజు డివిజనల్ అధికారి కార్యాలయంలోని ఇంకొందరు నాన్‌గెజిటెడ్ ఉద్యోగులను కూడా అక్రమ బహుమానాలు పుచ్చుకుంటున్నందుకు- విచారణ జరిగేవరకు సస్పెన్షన్‌లో ఉంచారు.

ఈ చర్యలకు గురిఅయిన వారంతా గత సంవత్సరం డిసెంబరు 31 వ తేదీతో అంతిమమైన మూడు మాసాల కాలంలో అవినీతి చర్యలకు పాల్పడిన వారు.

...—

క్షయవ్యాధి నివారణకు రాష్ట్రంలో కృషి

హైదరాబాద్, మే 6

ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 6లక్షల మంది క్షయవ్యాధితో బాధపడుతున్నారు. వారిలో ఒకలక్షమంది యేటా మృత్యుదేవత బారిపడి కాలగర్భం జరుగుచున్నది దీని దృష్ట్యా క్షయవ్యాధి నివారణకై అవసరమైన ప్రతిచర్య తీసుకోబడుచున్నది

అనిజిల్లాలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రులలోను ముఖ్యమైన తాలూకా ముఖ్య పట్టణ ఆస్పత్రులలోను టి. బి. క్లినిక్కులు వెలకొల్పబడ్డాయి వీటిసంఖ్య 26 వీటితోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాలలోను వెయ్యి టి. బి. ప్రత్యేక పడకలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఇంతే కాకుండా విశాఖపట్నం, మంగళగిరి ప్రాంతాలలో క్షయ ఆస్పత్రులు కాని టోరియం నిర్వహించబడుచున్నవి.

కర్నూలులోకూడ యిలాంటి చికిత్సశాల యేర్పాటు చేయబడినది వరంగల్, నిజామాబాదులలో ప్రాంతీయ క్షయ ఆస్పత్రులు అభివృద్ధి చేయబడుచున్నవి.

— ....

పూచీకత్తులపై చింతలబస్తి హత్యకేసు నిందితుల విడుదల

హైదరాబాదు, మే 6

చింతలబస్తి హత్య కేసు నిందితులు 8 మందినీ వ్యక్తిగతమయిన రు 5/0 పూచీకత్తు, జామీనుగా 10 0 రూపాయల పూచీకత్తు తీసుకొని విడుదల చేయడానికి నగర మూడవ మేజిస్ట్రేట్ శ్రీ యాదగిరిరావు ఉత్తర్వు లిచ్చారు.

కేసువాదనల పరిశీలనకు మే 14వ తేదీ నిర్ణయింపబడింది.

— —

కార్యాలయం మార్పు

హైదరాబాద్, మే 6

హైదరాబాదు - 4, పోచూకీగూడ రాఫత్ మంజిల్ లోవున్న సూపరింటెండింగ్ ఇంజనీరు పి డబ్ల్యు. డి మెదక్ సర్కిల్ కేంద్ర కార్యాలయాన్ని హైదరాబాదు - 24 పాత రైల్వే స్టేషన్ వద్దగల పాత మలక్ పేటలోని 18-10-121 నెంబరు గల ఇంట్లోకి మార్చారు.

రాష్ట్రంలో చేనేతపనివారి స్థితిగతుల సర్వే

శ్రీ జి. కోటయ్య విజ్ఞప్తి

ఏలూరు, మే 6

ఆంధ్రప్రదేశ్‌లో వున్న చేనేత ప్రజల జీవనస్థితిగతులనుసర్వేచేయించవలసిన అవసరాన్ని గురించి ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెస్ పరిపాలనకార్యదర్శి శ్రీ జి-కోటయ్య. యీ విధముగా వ్రాయుచున్నారు

"భారతదేశములో వ్యవసాయం తర్వాత చేనేతపరిశ్రమ ప్రధానమైన కుటీర పరిశ్రమగా చిరకాలము నుండి వర్ధిల్లుతూ వుంది. మనదేశంలో వున్న యితర రాష్ట్రాలలో కంటే ఆంధ్రప్రదేశ్‌లోనే ఎక్కువగా చేనేతప్రజలు చేనేతమగ్గాలు వున్నాయి. చేనేత సహకార రంగం రాష్ట్రంలో చాలా అభివృద్ధిచెందినది. మన రాష్ట్రములో సుమారు పన్నెండు లక్షల చేనేత పారిశ్రామికులకు యీ పరిశ్రమ జీవనాధారముగా వున్నది

ఇంత ప్రధానమయిన ఈ పరిశ్రమ మీద ఆధారపడివున్న చేనేత ప్రజల జీవితాలను ఉపేక్షించడం న్యాయము కాదు. ఈ ప్రజలయొక్క ఆర్థికస్థితి ఏమిటో, వీరికి కావలసిన వైద్యసౌకర్యాలు అందు బాటులో వున్నవో లేదో వీరిబిడ్డలకు కావలసిన విద్యాసౌకర్యములు వున్నవో లేదో. నేటి ఆధునిక సమాజంలో యీ కష్టజీవుల యొక్క స్థానం ఏమిటో యిత్యాది విషయాలన్నిటిని జాగ్రత్తగా పరిశీలించి యీ ప్రజలకు కావలసిన సౌకర్యములను వెంటనే అందజేయవలసిన బాధ్యత పేదప్రజలకు ఆశాజ్యోతియైన మన కాంగ్రెస్ ప్రభుత్వంమీదవున్నది.

ఈ నావిజ్ఞప్తి మన ముఖ్యమంత్రి గారయిన శ్రీ నీలం సంజీవ రెడ్డి ఆర్థికమంత్రి గారయిన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, లఘుపరిశ్రమల మంత్రిగారయిన డాక్టర్ యం. లక్ష్మీనరసయ్య ఆమోదించగలరని విశ్వసించుచున్నాను-"

...—

జాంజిబార్ నేషనలిస్టు పార్టీ నాయకుల అరెస్టు

జాంజిబార్, మే 6

జాంజిబార్ నేషనలిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి షేక్ అబ్దుల్ రహమాన్ మహ్మదు బాబు, మరి 9 మంది పార్టీసభ్యులు నిన్న అత్యావసర నిబంధనల క్రింద అరెస్టుచేయబడినారు.

బ్రిటిష్ రెసిడెంట్ సర్ జార్జి సూరి.గ్ ఉత్తర్వుల ప్రకారం నిన్న తెల్లజారుజామున ఈ అరెస్టులు జరిగాయి.

...—

ఉక్కుపై ఎక్సయిజు పన్ను: ఒక వివరణ

కలకత్తా, మే 6

కొన్నిరకాల ఇనుము ఉక్కుఉత్పత్తులపై ఏప్రిల్ 23 వ తేదీ అర్ధరాత్రి నుంచీ ఎక్సయిజుపన్ను విధించబడినందున ఉక్కు సరుకుల పట్ల సమ్మతమైన ధరలు ఏప్రిలు 30 వ తేదీ నుంచి పెరిగాయనీ, సవరించిన అమ్మకం ధరలలో ఎక్సయిజుపన్ను కూడా చేరిఉన్నదనీ ఇనుము ఉక్కు కంట్రోలరు కార్యాలయం తెలియజేసింది. ఆ ఎక్సయిజుపన్ను ఉత్పత్తిదారులే చెల్లించ వలసి ఉందనీ వాడకం దారులు అమ్మకము ధరనుమించి చెల్లించవలసిన అవసరం లేదనీ ఆప్రకటన వివరిస్తున్నది.

— —

భారతీయ వారసత్వ చట్టపు పునః పరిశీలన

హైదరాబాదు, మే 6

1925 వ సంవత్సరపు భారతీయ వారసత్వదత్తాన్ని ఆధునిక పరిస్థితులకు అనుగుణముగా చేసేందుకై సిఫారసులు రూపొందించే కార్యక్రమాన్ని చేపట్టడానికి న్యూఢిల్లీ లా కమిషన్ పూనుకొన్నది- ఈచట్టాన్ని ఏ పద్ధతులలో సవరణ చేయాలి లేదా పునః పరిశీలన చేయాలి అను అంశములపైన అభిప్రాయాలను, దృక్పథాలను హైదరాబాదులోని ప్రభుత్వ హోం శాఖ కార్యదర్శికి జూన్ 1 వ తేదీలోగా ప్రజలు పంపవచ్చు.



హైదరాబాదు-ఎ

476.4 మీ (740 కిలోసై)

మే 9 మంగళవారం

ఉ॥ 6-30 సుప్రభాత్. 6-35 భక్తి రంజని (విజయవాడ నుండి రిలే). 6-55 కార్యక్రమవివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే). 7-30 విజయవాడ వలె 8-00 ఆం-వా. 8-15 హిం-వా. 8-30 ఆంధ్రోని మాట్యూస్: వయొలిన్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 ఉమాశశి భజనలు: భజన్, 1-15 కె. ఎం. జేగ్: తుమ్రీ. దాద్రా, 1-30 వాద్యగోష్ఠి: సి ల య విద్వాంసులు. 1-50 తె-వా. 2-0 హైదరాబాద్ లి వలె 2-10 ఉ-వా, 2 20 హైదరాబాద్ లి వలె. 2-30 వాతావరణసూచన. ప్రసారసమాప్తి.

సా॥ 6.00 స్థానిక వార్తకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని (విజయవాడ నుండి రిలే), 6-30 నగరవాణి, 7-00 తె-వా. 7-15 కన్నడ ప్రోతలకు 7-30 సుగమసంగీత్, 7-45 రేడియో వార్తావాహిని, 8-00 హమారీ భావ వా ఏక్ హై సగుణోం కో లేకర్ (ప్రసంగము-హిందీ), గుండేరావ్ హంగ్కారె 8 10 విరామ సంగీతం, 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-25 విరామ సంగీతం. 8-30 ఎ మృణాళిని, 9-00 ఆం-వా. 9-15 ఉ-వా, 9-30 హిందూస్థానీ సంగీత కచేరి (బొంబాయినుండిరిలే). 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి-

8-00 హైదరాబాదు ఎ వలె 8-45 ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె. 2-00 ఎ. మృణాళిని. 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె. 6-30 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం. 7-45 పోస్టు ఆఫీస్ నాటిక (విజయవాడ నుండి రిలే), 8-45 హైద్రాబాద్ ఎ వలె 9-15 శాస్త్రీయ సంగీతము 9-30 రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం 6-35 భక్తి రంజని, 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 ఎ. వెంకటేశ్వరరావు: వయొలిన్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా. 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1-00 పేరంటం, 1-30 ఎ. వెంకటేశ్వరావు: వయొలిన్, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన: ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్యనందిని- సాహిత్య కార్యక్రమం 6-30 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-45 పోస్టు ఆఫీస్ విశ్వకవి రవీంద్రనాథ టాగూర్ నాటిక రేడియో అనుసరణ: విద్వాన్ విశ్వం. నిర్వహణ: సి. రామమోహన్ రావు. 8-45 ఉభయకుశలోపరి. 9 00 ఆం-వా 9-15 రేడియో న్యూస్ రిల్, 9-30 రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం (హైదరాబాద్ నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

... —

సిరియాలో భారత రాయబారి

న్యూఢిల్లీ, మే 6

ప్రస్తుతం డెమాస్కస్‌లోని భారత రాయబారి కార్యాలయంలో కార్యనిర్వాహక ప్రతినిధిగా ఉన్న శ్రీ అబిద్ హసన్ సఫ్రానీ సిరియన్ అరబ్ రిపబ్లిక్‌కు భారత రాయబారిగా నియమితులయ్యారు.

.....

శ్రీ మోతీలాల్ జైన్

ఇందోర్, మే 6

ఇందోర్ మిల్లు మజ్‌దూర్ సంఘ కార్యదర్శి శ్రీ మోతీలాల్ జైన్ ఆసియా ప్రాంతీయ టెక్స్‌టైల్ వర్కర్లసంస్థ కార్యదర్శిగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు. గత ఆదివారం ఈ సంస్థ కార్యవర్గ సమావేశం హాంగ్ కాంగ్‌లో జరిగింది.

ఫార్మకాలజీ బోధనలో కొత్త పద్ధతులు

తిరువనంతపురం కళాశాలలో అమెరికన్ ప్రొఫెసర్ కృషి

తిరువనంతపురం, మే 6

తిరువనంతపురం వైద్య కళాశాల ఫార్మకాలజీ డిపార్టుమెంటుకు చెందిన అధ్యాపకులు ప్రతిసోమవారము ఉదయము అరగంటసేపు సమావేశమవుతుంటారు.

అమెరికాలో మేరీల్యాండ్ యూనివర్సిటీ మెడికల్ స్కూలు ప్రొఫెసర్ డాక్టరు రాబర్టు గ్రెనెల్ క్రిందటి సెప్టెంబరులో ఆ మెడికల్ కాలేజీలో చేరినప్పటినుంచీ ఆ డిపార్టుమెంటుకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు సమష్టిగా నిర్వహిస్తున్న నూతన కార్యక్రమములో ఆ సమావేశము ఒకటి

అవయవశాస్త్రం, శరీరశాస్త్రం, జీవవిజ్ఞానశాస్త్రము, న్యూరో ఫార్మకాలజీలో శిక్షణపొంది, పరిశోధనలు గావించిన డాక్టర్ గ్రెనెల్ ఔషధాలను గురించి బోధించటముతోనే ఆయన ఊరుకోక మానవ శరీరానికి సంబంధించిన జీవగణాలు, పరమాణువుల మీద వాటి ప్రభావాన్నిగురించికూడా విద్యార్థులకు తెలియచెబుతున్నారు ఈ లక్ష్యముతో ఆ అమెరికన్ ప్రొఫెసర్ ప్రయోగపూర్వక ఫార్మకాలజీ లేబరేటరీని ఏర్పాటు చేశారు- ఔషధాలు రోగులపై ఎలా పని చేస్తాయో విద్యార్థులు పరిశీలించేటందుకు ప్రతి వారములో ఒక మధ్యాహ్నంపూట అండర్ గ్రాడ్యుయేట్లకు కేటాయించారు. డాక్టర్ల పనిశాక ఫార్మసిస్టుల పని అయిన కాంపౌండింగ్ తరగతులకు బదులుగా ఈ కొత్తసమావేశాలు ఉంటవి.

పరీక్షా విధానాలలో కూడా డాక్టర్ గ్రెనెల్ కొన్ని నూతన విషయాలను ప్రవేశపెట్టారు- ప్రస్తుతము ఆచరణలో ఉన్న జ్ఞాపకాల వంటి ప్రశ్నోత్తరాలు దీర్ఘముగా నూ, లక్ష్యాన్ని సరిగా తెలుపలేనివిగనూ ఉంటున్నవనే ఉద్దేశ్యముతో, ప్రస్తుతము అమెరికాలోని నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్సు నడిపే ధోరణిలో క్లుప్తమైన నూటిగా విషయాన్ని తేల్చే ప్రశ్నలను రూపొందించారు- వీటిని బాగా అవగాహనచేసుకుని యోచించి తయారుచేసినట్లయితే విద్యార్థి తెలివి తేటలను, శక్తి సామర్థ్యాలను ఇట్టే కనిపెట్టవీలవుతుంది- దీనితో పాటు జవాబులను ఎవరయినా దిద్దవీలవుతుంది.

— —

పశువుల దొంగకు జరిమానా

(మా విలేఖరి)

నిజామాబాద్, మే 6

నిజామాబాద్ దగ్గరమన్న బొరిగామ గ్రామంలోనుంచి దొడ్డిమంచి మహ్మాండ్లు అనువ్యక్తి పశువులను దొంగిలించగావానికికోర్టులోమువ్వయి రూపాయల జరిమానా విధించబడినది. జరిమానా కట్టనట్లయితే పది హేను రోజుల శిక్ష అనుభవించవలయునని తీర్పులో పేర్కొనబడినది.

దక్షిణాది యాత్రా స్పెషల్

మాజీమున్సిపాల్టీ అధ్యక్షుడు శ్రీ కిషన్ దాసు అధ్వర్యములో గతనెల 28 వ తేదీ దక్షిణదేశ యాత్రకు 32 మంది ప్రయివేటుసర్వీస్‌లోబయలుదేరినారు. వీరు విజయవాడ, నాగార్జున్ సాగర్, తిరుపతి, మద్రాసు, మైసూరు, బెంగ్లూరు ప్రాంతాలను సందర్శించగలరు. ఈ యాత్రలో నిజామాబాద్ యం యల్. ఏ. శ్రీ హరి నారాయణ మున్సిపాల్టీ కౌన్సిలర్స్ కూడ ఉన్నారు.

ఎల్లారెడ్డి ఉపాధ్యాయ సమితి

ఎల్లారెడ్డి సమితి ఉపాధ్యాయ సంఘం కృషిని ప్రశంసించి యూనియన్ కార్యాలయ నిర్మాణ నిమితము బ్లాక్‌వారు భూమిని ఉచితముగా నిచ్చారు. కాలుకాలోన్నున్న పాఠశాలలపై విధి ప్రోగు చేయుచున్నారు. ముఖ్యముగా లింగంపేట సెంట్రల్ ఉపాధ్యాయబృందం కొన్ని వస్తువులను లాటీగా కెట్టి, టికెట్లను అమ్మినారు. లింగంపేట పంచాయత్ కమిటి అధ్యక్షులు శ్రీ బాలగౌడు లాట్రి బహుమతులిచ్చారు. శ్రీయుతులు నర్సింగ్ రావు, అనంతరావులు పథకంలో పాల్గొన్నారు. శ్రీ బాలగౌడు సమితి ఉపాధ్యాయ సంఘాధ్యక్షులకు మూడువందల రూపాయలు బహూకరించారు.

గతనెల 26 తేదీ నిజామాబాద్‌లో ఉడిపి శ్రీకృష్ణభవన్ మున్సిపాల్టీ అధ్యక్షులు శ్రీ కె. వి. గంగాధర్ ప్రారంభోత్సవము చేశారు. యజమానులు అధికలాభము గడించకుండా ప్రజలకు ఎక్కువసౌకర్యము చేకూర్చవలయుననీ, పరిశుభ్రతగురించి ఎక్కువ శ్రద్ధ తీసుకొనవలయుననీ శ్రీ గంగాధర్ ఉద్బోధించారు హోటల్ ప్రొప్రయిటర్ శ్రీ రాజారావు అతిథులకు స్వాగతమిచ్చారు తదుపరి అల్పాహార విందు జరిగినది.

.....

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్

హైదరాబాదు, మే 6

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం ఈనెల 29న జరుగుతుంది.

బొకారో ఉక్కుఫ్యాక్టరీ

సాంకేతిక ... ఆర్థిక విషయాల పరిశీలన

న్యూఢిల్లీ మే 6

ఇండియాలో నిర్మించ తలపెట్టిన బొకారో ఉక్కుఫ్యాక్టరీకి సంబంధించిన సాంకేతిక ఆర్థికవిషయాలను పరిశీలించటానికి అమెరికా నుంచి నిపుణుల బృందాన్ని రప్పించే ఏర్పాటు చేయుచున్నట్లు రాయబారి జాన్ కెనెత్ గాల్‌బైత్ వెల్లడించారు-

ఈ బృందమువారు ఈ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణానికి కావలసిన ముడి సరుకులు ఎంతవరకు లభ్యమయేది అక్కడ ఉత్పత్తి ఖర్చు ఎట్లా ఉండేది రవాణా సౌకర్యాలు ఇండియా ఉక్కుఅవసరాల వంటి విషయాలను పరిశీలిస్తారు. ఈ పరిశీలన పూర్తిఅయిన మీదట అమెరికా ప్రభుత్వము ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి అయ్యే ఖర్చును పెట్టుబడి పెట్టే విషయమై నిర్ణయము చేస్తుంది. ఈ పరిశీలన ఫలితాలను బట్టి ముఖ్యాంశాల మీద అంగీకారాన్ని బట్టి అమెరికా ప్రభుత్వనిర్ణయము ఉంటుంది.

ఈ పరిశీలనకు అయ్యే ఖర్చు అమెరికన్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ భరిస్తుంది. ప్రపంచములో కెల్లా పెద్ద ఉక్కుఉత్పత్తిదారగు అమెరికన్ స్టీల్ కార్పొరేషన్ సంస్థ ఈపరిశీలనను నిర్వహిస్తుంది.

ఇండియా ఇప్పుడు ఏటా 60 లక్షల టన్నుల ఉక్కును తయారుచేసుకోగల శక్తిగలిగిఉన్నది. బొకారో ఉక్కుఫ్యాక్టరీ పూర్తిఅయినప్పుడు మొదట పదిలక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయగలుగుతుంది.

ఇది ఇండియాలో పబ్లిక్‌రంగంలో నాలుగవ పెద్ద ఉక్కు ఫ్యాక్టరీ అవుతుంది. మూడవ ప్రణాళికలో ఇది చేర్చబడింది. ఇప్పటి పథకము ప్రకారము ఈయంత్రాలియాన్ని తర్వాత అంటే 1971 వాటికి 30 లేక 40 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి పీలుగాకి విస్తరించటానికి అనువుగా దీనిని రూపొందించాలి. ఇటీవల ఐక్యరాజ్య సమితి జరిపించిన ఒక సర్వేనిట్టి ఇండియా ఫ్యాక్టరీలు, విద్యుచ్ఛక్తి కేంద్రాలు, రైలుమార్గాలు, రేవాదారులు. తదితర అభివృద్ధికి చేసుకొన్న పథకాలన్నిటినీ సాధించాలంటే 1972-75 వాటికి ఇండియాకు 280 లక్షల టన్నుల ఉక్కుఅవసరము ఉంటుందని తేలింది.

ఇండియా ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న ఉక్కు కొరతను తగ్గించి పారిశ్రామిక, వ్యవసాయఉత్పత్తులను అభివృద్ధిపరచటానికి ఈ బొకారో ఉక్కు ఫ్యాక్టరీ ఉద్దేశించబడింది. ప్రజల జీవన ప్రమాణాన్ని అభివృద్ధిపరచటానికి ఈ ఉత్పత్తుల పెంపకము ముఖ్యావసరము.

బొకారోఉక్కుఫ్యాక్టరీకైతలపెట్టిన ప్రదేశము బీహారు రాష్ట్రములో దామోదర లోయ ప్రాంతములో ఉన్నది.

అమెరికాలోఇండియా మూడవ పంచవర్ష ప్రణాళికా కాలములో మొదటిసంవత్సరానికి 5కోట్ల 45లక్షల డాలర్లు ఋణాలు ఇయ్యడానికి ఇది వరకే మాట ఇచ్చింది. ఇప్పుడు బొకారో మిల్లుకి సహాయము ఇస్తే ఇది దానిమీద ఆదనపు సహాయము అవుతుంది. ఎందుకంటే ఈ మిల్లుకి పెట్టుబడి ఆ తర్వాత సంవత్సరాలలో అమెరికా ఇచ్చే సహాయము నుంచి వస్తుంది.

— —

ఇండియాలో వ్యవసాయ పరిశోధనకు అమెరికా సహాయం

వాషింగ్‌టన్, మే 6

వ్యవసాయ పరిశోధనల నిమిత్తం ఇండియాకు అమెరికా కొత్తగా ధన సహాయం చేస్తున్నది. ఈ దేశములో అమెరికన్ ధాన్యాల అమ్మకం మూలముగా వచ్చిన రూపాయలలో ఆసహాయం జరుగుతుంది.

ఇండియాలో సర్వ సాధారణముగా కనిపించే నీటి "హయాసింత్" పుష్పం ఇతర మొక్కలలో మొక్కల పెరుగుదలను అదుపులో పెట్టే హార్మోన్లను గురించి పరిశోధనలు జరిపేటందుకు కలకత్తా విశ్వ విద్యాలయానికి 58,754 డాలర్లు (2 లక్షల 60 వేల రూపాయలు) ఇస్తున్నట్లు అమెరికా వ్యవసాయశాఖ యిటీవల వెల్లడించినది.

అమెరికాలో జరిగిన పరిశోధనల వల్ల లభించిన ఇటువంటి విజ్ఞానాన్ని యితరదేశాలకు కూడా అమెరికా లభించవలసి వస్తుంది.

...—

నాటోకు అణు సబ్‌మెరిన్‌లు

ఏథెన్స్, మే 6

ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థకు యునైటెడ్ స్టేట్సు పోలారిస్ మిసైల్‌లు అమర్చబడిన ఐదు అణుసబ్‌మైరిన్‌లు ఇస్తున్నటులు గత రాత్రి ఇచ్చట తెలుపబడింది.

పరిశ్రమ రిజిస్ట్రేషన్ దిగుమతి లైసెన్సింగ్ విధానం

సులభతరం చేయాలని వాణిజ్యపరిశ్రమల మండలుల ఫెడరేషన్ అభ్యర్థన

న్యూఢిల్లీ, మే 6

పారిశ్రామిక మరియు దిగుమతి లైసెన్సుల ఇచ్చేవిధానాల పరిశీలించి వానిని సులభతరం చేయడానికి భారతవాణిజ్యపరిశ్రమల మండలుల ఫెడరేషన్ మరియు ఆయా కేంద్ర ప్రభుత్వమంత్రిత్వాల ప్రతినిధులతో ఇష్టాగోష్టి సంప్రదింపుల గ్రూపును ఒకటి ఏర్పరచాలని భారత ప్రభుత్వానికి ఒక సూచన చేయబడింది. భారత వాణిజ్య పరిశ్రమల మండలుల ఫెడరేషన్ కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రాంగానికి పారిశ్రామిక సంస్థల లైసెన్సింగ్ మరియు రిజిస్ట్రేషన్ సహాయాదానిబంధనల గూర్చి వ్రాసిన సుదీర్ఘ లేఖలో ఈ సహాయాదా నిబంధనలు సంతృప్తికరమైన ధోరణిలో లేవని తెలిపింది.

—...—

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమిషన్ ఏజంటు ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, మే 6

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)		
పాలకుర్కులు బియ్యం	55-00	58-00
గుజ్జలు	59-00	60-00
నెం. 19 నెంబర్లు	58-00	58-00
కొడ్డు బియ్యం	50-00	54-00
గర్కులు	58-00	55-00
వానకాలాలు	57-00	69-00
లంగారు తీగెలు	79-00	81-00
గొట్టెబియ్యం	45-00	48-00
24 నెంబర్లు	65-00	65-50
ఎస్.కె.కె. బియ్యం	64-00	66-00
కొత్తపాంబర్లు	68-00	75-00
పాతపాంబర్లు	78-00	94-00
కుసుమ బియ్యం	56-00	58-50
పచ్చజొన్నలు	86-00	88-00
చట్టిజొన్నలు	86-00	88 50
తెల్లజొన్నలు	42-00	46-00
పసుపు	145-00	151-00
కందులు పెద్దవి	44-00	47-00
కందులు చిన్నవి	41-00	44-00
మినుములు	68-00	78-00
పెసగలు	42-00	44 00
పెసలు	47-00	52 50
ఉలవలు	26-50	29-00
శెల్లం	34-00	45-00
మిరపకాయలు	125-00	225-00
చింతపండు	68-00	9 -00
వుల్లిగడ్డ	11-00	14-00
యెల్లిగడ్డ	66-00	78-00
తెల్లనువ్వులు	115-00	145-00
ఆముదాలు	82-00	89-00
ధనియాలు	59-00	65-00
కుసుమలు	49-00	51-00
ఇలాతిపల్కు పెద్దది	100-00	14-00
ఇలాతిపల్కు సం॥	1874-00	80-00
బన్సి గోధుమలు	58-00	65-00
శర్బతి గోధుమలు	55-01	62-00
పత్తిగింజలు	82-50	87-00
కందిపప్పు పెద్దది	60-00	62-00
కందిపప్పు చిన్నది.	55-00	57-00
పెసరపప్పు	52-00	56-00
మినుపపప్పు	94-00	97-00
పెసరపప్పు	71-00	78-00
పల్కుమాసె 10 కిలో		19-62
కల్లుపిండి	26-50	25-08

...—

ఎవరెస్టుశిఖర ఆరోహణ

న్యూఢిల్లీ, మే 6

భారత ఎవరెస్టు పర్వతారోహక బృందం 24 వేలఅడుగులఎత్తున లోత్సె వద్ద ఐదవ క్యాంపును ఏర్పరచుకున్నదని ఈబృందనాయకుడు మాజ్ జాన్ డైస్ పంపిన సమాచారం వలన తెలుస్తున్నది

ఇరాక్‌లో శాంతిభద్రతలు

కరాచి, మే 6

ఇరాక్‌లో పరిస్థితులు ప్రశాంతంగా సాధారణంగానే ఉన్నవని ఇరాక్ ప్రధాని జనరల్ అబ్దుల్ కరీం ఖాసిం ఇరాక్ ప్రజల సాయుధదళాల మద్దతు పూర్తిగా ఉన్నదని ఇరాక్ రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో తెల్పుతున్నది.

పేరు మార్పు

ఇండియన్ పోస్ట్ & టెలిగ్రాఫ్స్, ఆంధ్రప్రదేశ్ సికింద్రాబాద్ లోని అసిస్టెంట్ ఇంజనీయర్ ఫోన్స్ కార్యాలయములో పనిచేయుచున్న నేను, నాను ఎమ్. పోదేశ్వర్ తండ్రి ముగు జాసా పాషా అబ్దుల్లా సాపాష్ పోదేశ్వర్ ఇక ముందు మండి జి. ఎమ్. పాలసేన్‌గా పేరు మార్పులో నైనది. ఇటు తరువాత నా కొత్త పేరుతో నే అడ్రసు వుండును.

సులభమైన వాయిదాల పద్ధతిన



నెలకు

రు. 8-50

చొప్పున

12 మాసములు

ఓరియంట్

16" ఆసిలేటింగ్ డిలక్స్

ఫ్యాన్

మొదటి వాయిదా చెల్లింపు

రు. 45/-

Orient

బుష్ రేడియోలు, హిండ్ సైకిళ్ళు, కుట్టుమిషనులు కూడా లభించును.

తదితర వివరములకు సంప్రదించండి.

హి-పర్చేజ్ బ్యాంక్ విధి (బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఎదుట) హైద్రాబాద్ ఫోన్ C/o 5351

హైర్ పర్చేజ్ ప్రొమోటర్స్ 62 మహాత్మాగాంధీ రోడ్, సికింద్రాబాద్. ఫోన్: 78871

మెసర్స్: లక్ష్మీ ఎలక్ట్రికల్స్- నవీపేట.

6వ సంయుక్త వారం

బి. ఎ. ఎస్. ప్రొడక్షన్స్:

భీష్మ

(తెలుగు)

అశోక్- హైద్రాబాద్

ఆటలు: 2-30, 6-0, 9-30.

మనోహర్-సికింద్రాబాద్ మార్కండేయ- వరంగల్

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥ —పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	...	రు 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు 14/-
మూడు నెలలకు	...	రు. 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడు నెలలకు తక్కువకాలము చందా తీసుకొనబడదు.

మేనేజరు,

గోలకొండ

నగర వార్తలు

టాగోర్ జీవితచరిత్ర ఫిలిం ప్రదర్శనం

గురుదేవ్ రవీంద్రనాథ్ టాగోర్ జీవితచరిత్రకు సంబంధించిన చలన చిత్రం నేడు సాయంత్రం 7 గంటలకు రాష్ట్ర సమాచారశాఖకుచెందిన సమాచార కేంద్రం(ముకర్రంజాహోర్డు)లో ప్రదర్శించ బడుతుంది. ఆయన జీవిత చిత్రాలుకూడ చూపబడతాయి.

హైదరాబాద్ నగరంలో చేపల విక్రయం

కోవినచేపలవిక్రయం ఎర్రమంజిల్, సంజగుట్టలలో మాత్రం ఇదివరకు ప్రకటించినట్లు ప్రతి వారం గురు, శని వారాలలోగాక గురు, శుక్రవారాలలో చేపలను ఉదయం 8-30 గంటల నుంచి 10-30 గంటలవరకు అమ్ముతారని మత్స్యశాఖ డైరెక్టరు ప్రకటిస్తున్నారు. బంజారాహిల్స్, శాంతి నగర్ వంటి కేంద్రాలలో మాత్రం ఇది వరకు ప్రకటించినట్లే చేపలను విక్రయిస్తారు.

....—

ఎలక్ట్రిక్ ఇనస్పెక్టరుగా శ్రీ సి. లక్ష్మీపతి నియామకం

హైదరాబాద్, మే 6

ఎలక్ట్రిసిటీబోర్డు చీఫ్ ఇంజనీరు పర్యవేక్షణ చీఫ్ ఎలక్ట్రికల్ ఇనస్పెక్టరు శ్రీ సి. లక్ష్మీపతి భారత విద్యుచ్ఛక్తి చట్టంలోని నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిక్ ఇనస్పెక్టరుగా నియమితులయినారు. విద్యుత్సరఫరాల చీఫ్ ఇంజనీరు శ్రీ ఎ.ఎస్. భాదర్ హోదాలో సేవలందు వీరి పదవిని నిర్వహిస్తారు.

.....

వెల్లూరు వైద్య కళాశాలకి రాకిఫెల్లర్ ఫౌండేషన్ విరాళం

న్యూయార్కు, మే 6

వెల్లూరు వైద్యకళాశాలకు 30,000 డాలర్లు (1,45 000 రూపాయలు) విరాళం ఇస్తున్నట్లు రాకిఫెల్లర్ ఫౌండేషన్ లోగడ ప్రకటించింది. ఇండియా అంతటనుంచి వచ్చే అభ్యర్థులకు వెల్లూరు వైద్య కళాశాలలో మెడికల్ రైజోరియన్స్ శిక్షణ ఇచ్చే పథకానికి ఈ రాకిఫెల్లర్ ధార్మిక సంస్థ విరాళం ఉపయోగపడుతుంది.

వెల్లూరు కాలేజీలో పటానలుగురు మెడికల్ రిజార్డు ఆఫీసర్లకు 16 మంది మెడికల్ రిజార్డు టెక్నీషియన్లకు, శిక్షణ ఇస్తారు.

విద్యుచ్ఛక్తిలో 20 శాతం కోత

రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల మండలుల ఫెడరేషన్ సూచన

హైదరాబాదు, మే 6

విద్యుచ్ఛక్తి సరఫరాలో 20 శాతం కోతపై ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల ఫెడరేషన్ ఒక మెమోరాండాన్ని ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రికి అందచేస్తూ విద్యుచ్ఛక్తిని సరిగా ఉపయోగించుకొనేటులు ప్రజలలో పత్రికలద్వారా ఇతర దృశ్య విధానాలద్వారా ప్రచారము చేయాలని కోరింది. విద్యుచ్ఛక్తిని సాయంత్రం 6నుండి రాత్రిపదిగంటల వరకు ఎక్కువ వాడకుండా ప్రజలకు బోధించాలని ఈ మెమోరాండములో ఫెడరేషన్ కోరింది.

సాయంత్రము 6నుండి రాత్రి 10 గంటల వరకే విద్యుచ్ఛక్తి వాడకము తగ్గింపు అవసరమైనప్పుడు 20 శాతము కోత అవసరము ఎందుకు కలిగిందని ప్రశ్నిస్తూ మిగతాశాఖలు విద్యుచ్ఛక్తి వాడకముపై పారిశ్రామిక సంస్థలపైన లేక ఇతర వాడకం దారులపైన ఎట్టినిర్బంధములుఉండరాదని ఈ మెమోరాండములో కోర బడింది.

దుకాణాలు ఇతర వ్యాపార సంస్థలు తక్కువ వెలుతురు ఇచ్చే బల్బులను వాడాలనీ, సినిమాలు ఇతర వినోద సంస్థలు స్వయముగా విద్యుచ్ఛక్తి ఉత్పాదక యంత్రాల నెలకొల్పుకోవడానికి అనుమతి యివ్వాలని విద్యుచ్ఛక్తి తక్కువ వాడుకొనే వారికి రేటులో మినహాయింపు ఇస్తూ ఎక్కువ వాడుకొనే వారికి ఎక్కువ ఛార్జీ చేయాలని కొన్ని సూచనలు చేయబడినవి.

అల్లామా మస్రూకి అరెస్టు

రావల్పిండి, మే 6

ఖాక్సార్ ఉద్యమ మాజీ నాయకుడు అల్లామా మస్రూకి అతని అనుయాయులు పన్నెండు మంది నేడు అరెస్టు చేయబడినారు.

.....

మద్గుల చిట్టంపల్లిలో గ్రామ నాయక శిక్షణశిబిరం

విశాఖపట్నం, మే 6

విశాఖపట్నం సమితి బ్లాక్‌కు చెందిన మద్గుల చిట్టంపల్లి గ్రామంలో గత నెల 26వ తేదీనుంచి మూడు రోజుల పాటు గ్రామసహాయక శిక్షణ శిబిరం నిర్వహించబడినది. గ్రామ సర్‌పంచ్ శ్రీ కె. రామచంద్రయ్య శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు. 40 మంది గ్రామసహాయకులకు వివిధ అంశాలపై శిబిరంలో శిక్షణయివ్వబడినది. రాత్రులందు సినిమా ప్రదర్శనాలు. భజన కాలక్షేపాలు జరిగాయి.

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ భవనం

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిచే శంకుస్థాపన

హైద్రాబాదు, మే 6

మహబూబ్‌నగర్‌లో 4 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించ నిశ్చయించిన జిల్లా పరిషత్తు భవనానికి రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి యీ నెల 4న శంకుస్థాపన చేశారు.

రివెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి భవన శంకుస్థాపన కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

పూర్వవిస్తరణ బ్లాకు ప్రారంభోత్సవం

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి జిల్లా పరిషత్తు భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం మహబూబ్‌నగర్ పూర్వ విస్తరణ బ్లాకుకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నివసించే వారు తమ పాత తగాదాలను విస్మరించి దేశ అభ్యున్నతి సాధించుటకై సమైక్య కృషి చేయవలసిందని విజ్ఞప్తి చేశారు.

దేశంలో నదులు పర్వతాలు వుంటాయన్న విపరీతాన్ని తీసుకోరాదని అయితే అక్కడ వుండే ప్రజలను దృష్టిలో పెట్టుకొని దేశాన్ని గురించి అర్థం చేసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతం చెబుతూ పరిషత్తు 182 నూతన భవనాలను నిర్మించుటకు, 415 నూతనం త్రవ్వించుటకు నిర్దేశించిన పథకాలను అమలుకు తీసుకొన్నదన్నారు. 9 సంవత్సరాలలో గ్రామాలను కలుపు 458 మైళ్ళు పొడవుగల లింకు రోడ్లను వేసే పనిని ప్రారంభించిందని యీ నిర్మాణ కార్యక్రమాల అమలుకు రూ. 21లక్షలు వ్యయము కాగలదని యీ మొత్తములో ప్రజలు యిచ్చిన విరాళాలుకూడ చేరివున్నాయని, 1964వ సంవత్సరం ముగియుబాటికి మంచినీటి బావిలేని గ్రామమంటూ వుండదనిఆ యన తెలియజేశారు. పూర్వ విస్తరణ బ్లాక్ ప్రారంభోత్సవ సందర్భంలో యేర్పాటుచేసిన ప్రదర్శనల ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు.

పురమందిర భవన శంకుస్థాపన

మున్సిపల్ గ్రౌండ్సులో నిర్మించ సంకల్పించిన పురమందిర భవనానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభలో ఆయనకు నగర మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీ ఎస్. రంగయ్య మున్సిపాలిటీ తరపున సన్మాన పత్రం సమర్పించారు. వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

శాసనమండలికి 11 స్థానాలు

6 గురు కాంగ్రెస్ అభ్యర్థుల సెలక్షన్

హైద్రాబాదు, మే 6

కాంగ్రెస్ పక్షాన స్థానిక సంస్థల నియోజక వర్గాలనుండి శాసనమండలికి పోటీచేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థులుగా ఈ దిగువ ఆరుగురు సెలక్టు చేయబడినటుల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి పి. వెంకటరావు వెల్లడి చేశారు.

శాసనమండలికి మొత్తం 11 స్థానాలున్నాయి. వానిలో ఆరు స్థానాలకు పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థులు వివరాలు పట్టణం:- అప్పసాని అప్పన్న దొర పర్తుత సభ్యుడు, కృష్ణా:- శ్రీమతి కమలాకుమారి, కడప:- ఎన్. శంకు రెడ్డి, ఆదిలాబాదు:- ఆరిఫ్ ఖాన్ ప్రస్తుత సభ్యుడు, నిజామాబాదు:- చౌట్‌పల్లి హనుమంతరెడ్డి ప్రస్తుత సభ్యుడు, వరంగల్:- ఇ. లక్ష్మారెడ్డి ప్రస్తుత సభ్యుడు.

శ్రీకాకుళంనుండి 2 విశాఖపట్టణం నుండి ఒకటి కరీంనగరంనుండి ఒకటి నల్లగొండనుండి ఒకటి స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు తర్వాత వెల్లడి చేయబడుతారు.

చిత్తూరు లోకసభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిని ఎ. పి పి. సి- అధ్యక్షులు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ వాయకుడు సెలక్టు చేస్తారు

— —

సరళ సంస్కృత పరీక్షా ఫలితాలు

గుంటూరు, మే 6

భారతీయ విద్యాభవన్ (బొంబాయి) గత మార్చిలో గుంటూరులో నిర్వహించిన సరళ సంస్కృత పరీక్షలలో నీ క్రింది జిల్లాలవారు ఆయాపరీక్షలలో మత్తీర్ణులయినవారని సంస్కృత విశ్వవిద్యాలయ, గుంటూరుశాఖా కార్యదర్శి శ్రీ నేతి సుబ్బరాయశాస్త్రి తెలియజేస్తున్నారు;

సంస్కృత ప్రారంభ:

ప్రథమశ్రేణి 810, ద్వితీయశ్రేణి 811, తృతీయశ్రేణి 806 808 809.

ప్రవేశ:

ప్రథమశ్రేణి 513 519, ద్వితీయశ్రేణి 513 514 516 517 520 521 522 523. తృతీయశ్రేణి 515 525.

పరిచయ:

ప్రథమశ్రేణి 158మాత్రం, ద్వితీయశ్రేణి 154 155 తృతీయశ్రేణి 156 157 158 159 (ఎ) 159 160 161 162.

కోవిద:

ప్రథమశ్రేణి లేరు, ద్వితీయశ్రేణి లేరు, తృతీయశ్రేణి 79 మాత్రం.

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ సెనేట్

అసెంబ్లీకి చెందిన 6 స్థానాలకు ఎన్నికలు

హైదరాబాదు, మే 6

రాష్ట్ర అసెంబ్లీనుంచి శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ సెనేట్‌కు యెన్నికయిన 6గురు శాసన సభ్యుల పదవీకాలపరిమితి మార్చి 1వ తేదీతో ముగిసినందున యీ స్థానాలకు యెన్నికలు జరుగవలసివున్నది. సెనేట్ సభ్యత్వమునకు పోటీచేయకోరు అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను తిరుపతిలోని యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు అందచేయుటకు ఆఖరుగడువుగా మే14వతేదీనిర్ణయించబడినది. మే 14వ తేదీ సాయంత్రం 4 గంటలలోగా నామినేషనుపత్రాలు యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు చేరాలి. అదే రోజున నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. స్క్రూటినీలో నామినేషన్ పత్రాలసంఖ్య 6కు మించే పక్షములో ఓటర్లకు బ్యాలెట్ పత్రాలు యీనెల 26న పంపబడతాయి. జూన్ 8వ తేదీ సాయంత్రం 4గంటలలోగా అవి రిజిస్ట్రార్‌కు చేరాలి. మే 21వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరు (గడువు) రోజుగా పేర్కొనబడ్డది.

రాష్ట్ర శాసన సభ్యులు యీ సెనేట్ యెన్నికలలో ఓటు చేసే హక్కు కలిగివుంటారు. దీని పోలింగు సింగిల్ ట్రాన్స్‌ఫర్‌బుల్ పద్ధతిలో నిర్వహించబడుతుంది.

.....

రాష్ట్రానికై విద్యుచ్ఛక్తి ప్లాను

అవసరమని వాణిజ్య పరిశ్రమల మండలుల ఫెడరేషన్ సలహా

హైదరాబాదు, మే 6

థర్మల్ విద్యుచ్ఛక్తిని ప్రధానముగా వాడుకుంటూ తక్కువ పడిన మేరకు జల విద్యుచ్ఛక్తిని ఉపయోగించుకొనేలా విద్యుచ్ఛక్తి ఉత్పాదన ప్లానును సిద్ధముచేయుమని రాష్ట్ర వాణిజ్యపరిశ్రమల మండలుల ఫెడరేషను ప్రభుత్వానికి ఒక సూచన చేసింది.

రాష్ట్ర మూడవ ప్రణాళిక అత్యవసరము 448 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయబడినా ఇంకా 187 మెగావాట్ల విద్యుచ్ఛక్తి కొరత ఉండనే ఉంటుందని ఈ ఫెడరేషన్ సూచించింది. రాష్ట్రములో కొత్తపరిశ్రమలు వెలసే అవకాశము ఉన్నందున మూడవ ప్రణాళిక అత్యవసరము 675 మెగావాట్ల విద్యుచ్ఛక్తి గూడా చాలదు 1965-66 అంతము వరకు దాదాపు 850 మెగావాట్ల విద్యుచ్ఛక్తి కావాలి.

ఇండియన్ బొగ్గు గనుల ఇంజనీర్లు

అమెరికా పర్యటనలో అనేక విషయాల పరిశీలన

మిల్వాకీ, మే 6

ఇండియానుంచి వచ్చిన ఏడుగురు బొగ్గు గనుల ఇంజనీర్లు ఈ వారం ఇక్కడ భారీ యంత్రాలాయాలను చూస్తూ రెండు రోజులు గడిపిన అనంతరం ఇక్కడినుంచి వెళ్ళారు. ఈ భారీ యంత్రాల మరమ్మతులు వాటి నిర్వహణ విషయంలో చాల కొత్త సంగతులు తెలుసుకొన్నారు.

వీరి అయిదువారాల అమెరికా పర్యటన త్వరలో పూర్తి కానున్నది. గనుల పరిశ్రమలలో కొత్త పద్ధతుల పరిశీలనకు వచ్చిన వీరు మిల్వాకీ వార్మ్ స్క్రెపర్ కార్పొరేషన్, బ్యూసిరస్ ఎర్ కంపెనీ అనే సంస్థలు పని చేయటాన్ని పరిశీలించారు. ఈ రెండు సంస్థలు ఇండియాలో బొగ్గు పరిశ్రమలకు భారీ యంత్రాలు సప్లయి చేస్తుంటవి.

వీరి పర్యటనను అమెరికా అంతరాష్ట్రీయఅభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసింది. వీరి పర్యటనలో పెన్సిల్వేనియాలో నార్త్‌పైట్ మైనింగు కంపెనీ, ఒహైయోలో బ్యుటీమినస్ మైనింగ్ కంపెనీలను కూడా వీరు చూస్తారు- ఈ బృందములో హెచ్- శ్రీనివాసన్, ఆర్-పి-మెహ్రా, హెచ్-జి-కుస్లాల్, కె-ఆర్- రామకృష్ణన్, పి- మధుసూదన్, ఏ-ఎస్-అయ్యర్, పి- భరద్వాజ్ ఉన్నారు-

వీరిలో శ్రీ మెహ్రా తప్ప మిగతావారంతా రాంచీలోని నేషనల్ కోల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌లో ఇంజనీర్లు- శ్రీ మెహ్రా కరమ్‌చంద్ తాపర్ అండ్ బ్రదర్సు కంపెనీ మేనేజరు ఖారాగనిలో పనిచేస్తారు.

ఇండియా తృతీయ ప్రణాళిక కింద బొగ్గు ఉత్పత్తిని 50 శాతము వృద్ధి చేయాలని తలపెట్టారు. అంటే పటా 10 కోట్ల టన్నుల బొగ్గును తయారు చేయవలసి ఉందని శ్రీ శ్రీనివాసన్ చెప్పారు. పాత గనుల విస్తరణ కొత్త వాటిని అభివృద్ధి పరచటం ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చునన్నారాయన. అట్లానే ఉత్పత్తిలో మరింత సమర్థవంతమైన పద్ధతులు కూడా ఇందుకు తోడ్పడగలవన్నారు. అందుకే తమ బృందం ఇప్పుడు అమెరికా వచ్చిందని చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ సమర్థవంతంగా యంత్రాల నిర్వహణ పద్ధతులు తెలుసుకోవాలని తాము యత్నిస్తున్నామన్నారాయన.

"మిల్వాకీ యంత్రాలు చూడటం వల్ల ఈ యంత్రాలను ఎట్లా తయారు చేస్తారో వీటిని ఖచ్చితంగా పనిచేసేటట్లు ఎట్లా అమర్చుతారో తెలుసుకోగలిగాము. వీటిని పని చేయించే ఇంజనీర్లతో మాట్లాడటం వల్ల మా పనులకు ఏ యంత్రాలయితే బాగా సరిపోయేదీ తెలుసుకొనడానికి అవకాశం చిక్కింది. వాటిని సరిగా ఉంచుకొనటము, మరమ్మతులకు సంబంధించిన సమస్యలు ఇప్పుడు తేలిక అయినవి" అన్నారాయన- "వీటిని ఉపయోగించటం గురించి కూడా నలభోలు మాకు లభించినవి" అన్నారు-

తాము తిరిగి వెళ్లి పనుల్లో చేరినప్పుడు భారీ షోవెల్స్, ట్రక్కులు, ట్రాక్టర్లు, కన్వేయర్లు డ్రిల్లింగు యంత్రాలు వంటి వాటిని చెడకుండా చూచుకొనటం, మరమ్మతులు చేయటము గురించి తెల్సుకొన్న సంగతులు చాల విలువైనవిగా ఉపయోగపడగలవన్నారాయన-

.....

అల్జీరియాలో మృతులు, క్షతగాత్రులు

అల్జీర్స్, మే 6

గడచిన మార్చి 19వ తేదీన అల్జీరియాలో పోరాట విరమణ జరిగినప్పటి నుండి 2648 మంది మరణించడము లేక గాయపడడం జరిగినది. వీరిలో 998 మంది మరణించారు (839మంది ముస్లింలు 187 మంది యూరోపియన్‌లు) 1647 మంది గాయపడినవారు (వీరిలో 1181 మంది ముస్లింలు 416 మంది యూరోపియన్‌లు).

యు. పి. కాంగ్రెస్‌లో క్రమశిక్షణ

ఉల్లంఘించినవారిపై చర్య తీసుకోవడానికి నిర్ణయం

లక్నో, మే 6

కాంగ్రెస్ సంస్థలో అధికారపార్టీ తరఫున కల్గిఉంటూగత జనరల్ ఎన్నికలలో క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడిన కాంగ్రెస్ వాదులందరిపైన చర్యతీసుకోవాలని యు. పి. కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించినట్టి ఇట్టి క్రమశిక్షణారాహిత్యపు కేసులకు ఇద్దరు సభ్యులుగల స్క్రీనింగ్ కమిటీకి నివేదించింది. శ్రీ ఎ. పి. జైన్ అధ్యక్షతన యు. పి. కాంగ్రెస్ కమిటి కార్యవర్గం సమావేశమైనది. దీనికి యు పి, ముఖ్యమంత్రి చంద్రభాన్ గుప్త హాజరయ్యాడు

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత "గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సకాశకళ్యాణము (బాలకాండ)
(డెమ్మీసైజు 187 పేజీలు) } రూ. 8 మాత్రమే

(2) గోవిందరామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ)
(డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 8 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు - నవల
(తెలుగు అనువాదము)
డెమ్మీసైజు 811 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల)
నివేదన } రూ. 2-00

మేనేజరు,
గోలకొండ పత్రిక
లక్డీకాపూల్ రోడ్, హైదరాబాద్.

ప్రపంచమంతటా ఎక్కువమంది జనులు ఎస్సో తయారులనే కొంటున్నారు

Esso

ప్రపంచమంతటాగల ఎన్నో పరిశోధనాగారములలో ఎడతెగక జరపబడుతున్న ఎస్సో-పరిశోధన ద్వారా ప్రపంచములోకెల్ల జనప్రియమైన పెట్రోలియం తయారులు లభిస్తున్నాయి.

కార్లకు, లారీలకు డీసెల్ వాహనములకు ఎస్సో, ఫ్యూయల్స్ అందచేస్తుంది. ఏటేటా, ఎస్సో తయారుచేసే పెట్రోలు, ఆయిల్స్ మరియు యితర పెట్రోలియం తయారులను ఎక్కువమంది జనులు కొంటున్నారు.

ఎస్సో ఎక్స్ట్రా మోటార్ ఆయిల్—రవాణా వాహనములను అన్ని పరిస్థితులలోను, 20 లక్షల మైళ్లకు పైగా నడిపి యీ ఆయిల్ పరీక్షింపబడినది. దాని ఫలితముగా, తెలిసినంతవరకూ యీ ఆయిల్ యిచ్చే రక్షణ ఏ యితర ఆయిలు యివ్వలేదని తేలింది

ఇంకా, నాణ్యమైన తయారులను అందచేయడమే కాకుండా ఎస్సో మనఃపూర్వకమైన మరియు స్నేహపూర్వకమైన సేవను యిస్తుంది.

ఎస్సో-పరిశోధన పెట్రోలియంతో అద్భుతాలను చేస్తోంది!

ఎస్సో స్టాండర్డ్ ఈస్టర్న్, ఇన్‌కార్పొరేటెడ్ (కలిసిపోయిన అమెరికా యూ. యస్. ఎ. లో స్థాపితమైనది)

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkond Publication Ltd Golkonda Printing Press Hyderabad A. P.